క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

హైదరాబాద్

18-11-2026

వెల: రూ.5/-

పేజీలు: 10+10

సంపుటి:16

సంచిక: 239

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



కాంగ్రెస్ లో 'ఎంఐఎం' కలవరం!

- దేశవ్యాప్తంగా దెబ్బతీస్తున్న మజ్లీస్
- ఇండియా కూటమి ఓట్లలో చీలిక
- అంతిమంగా బిజెపికి లబ్ధి
- ఉత్తరప్రదేశ్లో జరుగుతోంది అదే

క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్: ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయి. అక్కడ బిజెపి నేతృత్వంలో ఎన్డీఏ కూటమి.. సమాజ్వాది పార్టీ నేతృత్వంలోని ఇండియా కూటమి నేరుగా తలపడుతున్నాయి. అయితే తాజాగా ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ, ఆజాద్ సమాజ్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆజాద్ కలిసి సామాజిక పరివర్తన మోర్చా పేరుతో కొత్త కూటమిని ప్రకటించారు. ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో ఈ కూటమిపై తీవ్ర చర్చ నడుస్తోంది. మైనారిటీ, దళిత ఓట్లు చీలిపోవడంతో

మిగతా 2లో



వివాదంలోకి విజయా డెయిలీ!

చైర్మన్ తో పాటు ఐదుగురు డైరెక్టర్లపై వేటు

హైకోర్టు సంచలన తీర్పు


క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: విజయ డైయిరీ వివాదం మళ్లీ మొదటికి వచ్చింది. కృష్ణా మిల్క్ యూనియన్ పాలకమండలి ఎన్నికల విషయంలో ఏపీ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. చైర్మన్ దాసరి వెంకట బాలవర్ధన్ రావు తో పాటు మరో నలుగురు బోర్డు డైరెక్టర్ల ఎన్నిక చెల్లదని న్యాయస్థానం స్పష్టం చేసింది. గన్నవరం నుంచి ఎన్నికైన దాసరి బాలవర్ధన్ రావు తో పాటు గంటసాల డైరెక్టర్ సాయి, గన్నవరం డైరెక్టర్

మిగతా 2లో

ఇక రామోజీ అవార్డ్స్!

9 విభాగాల్లో శాశ్వతంగా అందించేందుకు నిర్ణయం

వారసుల బలమైన కంకణం



చెరుకూరి రామోజీరావు.. తనకంటూ సమాజంపై గట్టి ప్రభావం చూపిన వ్యక్తి. వ్యవస్థలను నిర్మించడం వేరు, వాటికి ఒక ఉన్నతమైన ఆత్మను, విలువల పునాదిని వేయడం వేరు. ఈ విషయంలో మాత్రం రామోజీరావు సక్సెస్ అయ్యారు. విలువలతో కూడిన వ్యాపారానికి, సమాజ హితానికి పెద్ద పీట వేశారు. తన వ్యక్తిగత విజయం కంటే ఇతరుల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకొచ్చేవారే నిజమైన విజేతలని ఆయన బలంగా నమ్మేవారు.

క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్: ఆయన భౌతికంగా దూరమయ్యారు. కానీ 'స్పిరిట్ ఆఫ్ రామోజీ'ని సజీవంగా కాపాడేందుకు ఆయన వారసులు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారు. రామోజీ ఎక్సలెన్స్ అవార్డ్స్ ద్వారా ఒక గొప్ప యజ్ఞాన్ని నిర్వహిస్తున్నారు.

- మిగతా 3వ పేజీలో

రేవంత్ సొంత టీం!



క్యాబినెట్ విస్తరణకు రాహుల్ గ్రీన్ సిగ్నల్

అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావడంతో విస్తరణ

ప్రయత్నాలు ఆశావహులు



క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడేళ్లు అవుతోంది. ఈ తరుణంలో రేవంత్ సర్కార్ దూకుడు పెంచుతోంది. దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటోంది. అందులో భాగంగా రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ, ప్రక్షాళన అంశం మరోసారి తెరపైకి వచ్చింది. హైదరాబాద్ వేదికగా జరిగిన భారత్ సమీక్ష సందర్భంగా అగ్రనేత రాహుల్ గాంధీ.. సీఎం రేవంత్ తో పాటు రాష్ట్ర మంత్రులతో సమావేశం అయ్యారు.

రేవంత్ నాయకత్వం పట్ల రాహుల్ సంపూర్ణ నమ్మకం ప్రకటించినట్లు తెలుస్తోంది. అందుకే రాష్ట్ర రాజకీయాల్లో ఇక కీలక నిర్ణయాలకు రేవంత్ సిద్ధపడుతున్నట్లు సమాచారం. కాంగ్రెస్ అంతర్గత వర్గాల్లో సైతం దీనిపై పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తోంది.

ఖాళీల భర్తీ..

ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్గంలో ఖాళీగా కొన్ని స్థానాలు ఉన్నాయి. అందుకే పనితీరు ఆధారంగా కొందరిని మార్చే అవకాశం ఉంది. అయితే అధిష్టానం చేర్పులు మార్పులు సూచనలు కంటే.. పార్టీ విధానాలకు

- మిగతా 3వ పేజీలో



కాలుష్యంలో ఢిల్లీ!

ఉత్తరాది రాష్ట్రాల్లో అప్పుడే ప్రారంభం

పంట వ్యర్థాల దగ్ధంతో తీవ్రతరం

బాణాసంచా కాల్చడంతో చుట్టేసిన కాలుష్యం

ఓటు బ్యాంకు రాజకీయంతో నియంత్రణ కరువు

క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్: దేశ రాజధాని ఢిల్లీతో పాటు ఉత్తర భారత దేశాన్ని అప్పుడే వాయు కాలుష్యం ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. ప్రతి సంవత్సరం చలికాలం ప్రారంభంలోనే

మిగతా 2,3,లో



మోడీ తల్లికి ఆలయం!

దేవతామూర్తులతో పాటు ఆమె విగ్రహం సైతం

ఆదోనిలో బిజెపి నేతల స్వామి భక్తి

గుడి నిర్మాణంలో వైసీపీ నేతలు సైతం..

క్రైమ్ మిర్రర్,, ఏపీ బ్యూరో: రాజకీయ విధేయత, అభిమానం కొన్ని రాష్ట్రాల్లో చూస్తుంటాం. ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాల్లో నాయకులను ఆరాధిస్తుంటారు. తమిళనాడులోని ఇటువంటి ఆరాధన భావం ఎక్కువే. అయితే ఇప్పుడు ఆ సరసన మన తెలుగు వారు కూడా చేరారు. కొత్త పుంతలు తొక్కుతూ జాతీయస్థాయిలో రికార్డు సృష్టిస్తున్నారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని

80 మంది ఇన్చార్జిలపై వేటు!

జగన్ సంచలన నిర్ణయం

బలమైన అభ్యర్థుల కోసం అన్వేషణ



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో సమూల ప్రక్షాళన జరగనుందా? జగన్మోహన్ రెడ్డి కఠిన నిర్ణయాలు దిశగా అడుగులు వేస్తున్నారా? రాష్ట్రవ్యాప్తంగా 80 నియోజకవర్గాల ఇన్చార్జిల మార్పు అనివార్యమా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి.. ఇటీవల జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఓ సర్వే చేయించుకున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గాల ఇన్చార్జిల పనితీరు ఆశించిన స్థాయిలో లేదంటూ నివేదికలు అందినట్లు సమాచారం.

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో సమూల ప్రక్షాళన జరగనుందా? జగన్మోహన్ రెడ్డి కఠిన నిర్ణయాలు దిశగా అడుగులు వేస్తున్నారా? రాష్ట్రవ్యాప్తంగా 80 నియోజకవర్గాల

- మిగతా 2వ పేజీలో

సమ్మక్క సాగర్ బ్యారేజీకి ఎన్ఓసీ ఇవ్వండి

ఛత్తీస్‌గఢ్ సీఎంకు రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

- రాయ్‌పూర్‌లో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల కీలక భేటీ
- సమ్మక్క సాగర్ ప్రాజెక్టు ఎన్ఓసీ మంజూరుపై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి సానుకూల స్పందన
- తుపాకులగూడెం వద్ద ఇప్పటికే పూర్తయిన బ్యారేజీ నిర్మాణం
- నిబంధనల ప్రకారం పరిహారం, పునరావాస నిధులు ఇచ్చేందుకు తెలంగాణ సిద్ధం





పీకే నయా పాలిటిక్స్!

బిజెపితో మైండ్ గేమ్

- సీఎం సామ్రాట్ చౌదరి బలహీన ముఖ్యమంత్రి అంటూ వ్యాఖ్యలు
- త్వరలో ఆయన మార్పు ఉంటుందని కామెంట్స్
- బీహార్ రాజకీయాల్లో కొత్త రూట్లో ప్రశాంత్ కిషోర్

- మిగతా 2వ పేజీలో



కాంగ్రెస్‌లో 'ఎంఐఎం' కలవరం!



(మొదటి పేజీ తరువాయి)

సమాజ్‌వాది- కాంగ్రెస్ కూటమికి గట్టి దెబ్బ తగులుతుందని.. పరోక్షంగా ఇది బిజెపికి ప్రయోజనం చేకూర్చుతోందన్న టాక్ ఉంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో ఇండియా కూటమి 43 పార్లమెంట్ స్థానాలను గెలుచుకుంది. అయితే ఈ గెలుపు వెనుక 92 శాతం ముస్లింలు, 56% నాన్ జాతవ్ దళితుల మద్దతు కీలక పాత్ర పోషించింది.

విపక్ష కూటమికి ఇబ్బందికరం..

ముస్లిం- దళిత ఓటు బ్యాంకును ఈ కొత్త కూటమి కొంతవరకు చీల్చితే అది అంతిమంగా విపక్ష కూటమికి ఇబ్బందికరమే. గతంలో మహారాష్ట్ర, బీహార్ వంటి కీలక రాష్ట్రాల్లో ఎంఐఎం పోటీ చేయడం వల్ల కాంగ్రెస్, దాని మిత్రపక్షాలకు తీవ్ర నష్టం వాటిల్లింది. బీహార్ లోని ముస్లిం ప్రాబల్యం ఉన్న సీమంచల్ ప్రాంతంలో మహాఘాట్ బంధన్ కూటమితో పొత్తుకు ఓవైసీ ప్రయత్నించగా.. కాంగ్రెస్, ఆర్ జేడీలు ఆ ప్రతిపాదనను తిరస్కరించాయి. ఫలితంగా 2020, 2025 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం సొంతంగా ఐదు స్థానాలను గెలుచుకోవడమే కాకుండా.. మరో 10కి పైగా నియోజకవర్గాల్లో మైనారిటీ ఓట్లను చీల్చి.. కాంగ్రెస్ ఆర్జెడి కూటమి అధికారంలోకి రాకుండా అడ్డుకుంది. 2025 బీహార్ ఎన్నికల్లో కాంగ్రెస్ కేవలం అరుస్థానాలకు మాత్రమే పరిమితం అయింది.

మహారాష్ట్రలో అలా..

మహారాష్ట్రలోనూ ఎంఐఎం ఉనికి కాంగ్రెస్, ఎన్సిపి కూటమికి గట్టి సవాల్ గా మారింది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఔరంగాబాద్ స్థానంలో ఎంఐఎం అభ్యర్థి ఇంతియాజ్ జలీల్ గెలుపొందారు. మాలేగావ్ సెంట్రల్, ధూలే సిటీ స్థానాలను ఆ పార్టీ కైవసం చేసుకుంది. 2026 ప్రారంభంలో జరిగిన మహారాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో.. 13 కార్పొరేషన్ల పరిధిలో ఎంఐఎం ఏకంగా 124 వార్డులను గెలుచుకుంది. చత్రపతి సంభాజీ నగర్, మాలేగావ్, నాందేడ్, ముంబై వంటి ప్రాంతాల్లో కాంగ్రెస్ ను వెనక్కి నెట్టింది. 2021 అహ్మదాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ సిట్టింగ్ స్థానాలైన జమాల్పూర్, ముఖంపూర పరిధిలో ఏడు వార్డులను ఎంఐఎం గెలుచుకోవడం కాంగ్రెస్ కు తీవ్ర నష్టం జరిగింది. అస్సాంలోను కూడా అదే పరిస్థితి.

ఓటు బ్యాంకు రాజకీయాలకు..

కాంగ్రెస్ తో పాటు ఎస్పీ వంటి పార్టీలు ముస్లింలను ఓటు బ్యాంకుగా వాడుకుంటూ నాయకత్వ అవకాశాలు ఇవ్వడం లేదని.. అందుకే తాము సొంత రాజకీయ వేదికను నిర్మించుకుంటున్నామని అసదుద్దీన్ ఓవైసీ వాదిస్తున్నారు. కానీ ఓవైసీ పోటీ వల్ల కాంగ్రెస్ పార్టీకి నష్టం జరిగి బీజేపీ లాభపడుతోంది. మరోవైపు తెలంగాణలోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎంఐఎం పోటీ నుంచి తప్పుకుని కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇవ్వడం వల్లే అక్కడ కాంగ్రెస్ గెలవగలిగింది. అయితే తెలంగాణలో రాజకీయం వేరు. పాతబస్తీలో మరో పార్టీకి ప్రవేశం లేకుండా చేసే షరతులో భాగంగా కాంగ్రెస్ పార్టీతో ఒప్పందం చేసుకుంది ఎంఐఎం. జాతీయస్థాయిలో మాత్రం గట్టి దెబ్బతీస్తోంది కాంగ్రెస్ పార్టీతో పాటు దాని మిత్రపక్షాలకు..

80 మంది ఇన్చార్జిల పై వేటు!



ఇన్చార్జిల మార్పు అనివార్యమా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి.. ఇటీవల జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఓ సర్వే చేయించుకున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గాల ఇన్చార్జిల పనితీరు ఆశించిన స్థాయిలో లేదంటూ నివేదికలు అందినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే జగన్మోహన్ రెడ్డి కీలక నేతలతో అత్యవసర సమావేశాన్ని ఈరోజు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది.

యాక్టివ్ గా లేని ఇన్చార్జిలు..

రాష్ట్రంలో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటింది. కానీ ఇప్పటికీ వైసీపీ ఇన్చార్జిలు చాలా వరకు యాక్టివ్ కాలేదు. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను నడిపించడంలోనూ, కూటమి ప్రభుత్వంపై పోరాటాలు చేయడంలోనూ పలువురు ఇన్చార్జులు పూర్తిగా నిస్తేజంగా వ్యవహరిస్తున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అందుకే పనితీరు సరిగ్గా లేని వారిని పక్కన పెట్టి.. వారి స్థానంలో కొత్త ఇన్చార్జిలను నియమించే అంశంపై కీలక చర్చలు జరిగే అవకాశం ఉంది. అయితే ఆ స్థాయిలో ఇంచార్జను మార్చితే పార్టీలో తిరుగుబాటు వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుత ప్రతిపక్ష పరిస్థితుల్లో నియోజకవర్గ బాధ్యతలను తీసుకుని.. పార్టీ కార్యక్రమాల కోసం సొంతంగా ఆర్థిక భారం భరించి నాయకులను వెతకడం అధిష్టానానికి పెద్ద సవాల్ గా మారింది.

టిడిపితో కుమ్మక్కు..

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవాలు లేకుండా చూడాలని జగన్మోహన్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కానీ ఎక్కడికి అక్కడే టిడిపి తో కుమ్మక్కైన ఇన్చార్జిలే ఎక్కువ. కొంతమంది నియోజకవర్గ ఇన్చార్జిలు తమ వ్యాపార, వ్యక్తిగత ప్రయోజనాల కోసం అధికార టిడిపి నేతలతో లోపాయికారి ఒప్పందాలు చేసుకున్నారన్న స్పష్టమైన సమాచారం అధిష్టానానికి అందింది. అయితే అటువంటి వారిని పార్టీ నుంచి బయటకు పంపితే నియోజకవర్గాల్లో పార్టీ ఉనికి మరింత బలహీనపడుతుంది. అందుకే సమయం చూసి వారిపై వేటు వేయాలన్నది జగన్ ఆలోచనగా తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్థాయిలో అందిన నివేదికల ప్రకారం ఓ 80 మంది ఇన్చార్జిల పనితీరు పూర్తిగా బాగాలేదని.. అటువంటి వారి స్థానంలో ఆర్థికంగా, సామాజికపరంగా బలమైన నేతలను నియమిస్తే బాగుంటుందన్న అభిప్రాయానికి జగన్ వచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికిప్పుడు కాకుండా.. రాబోయే రోజుల్లో సైతం వీరిపై వేటు వేస్తారని సమాచారం. చూడాలి ఏం జరుగుతుందో..

పీకే నయా పాలిటిక్స్!

(మొదటి పేజీ తరువాయి)

క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్: బీహార్లో తనకంటూ ఒక మార్కు చూపుకుంది భారతీయ జనతా పార్టీ. మిత్రుడు నితీష్ కుమార్ ను దాటుకుని అధికారాన్ని అందుకుంది. కానీ ఇప్పుడు ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోనే జన సూరజ్ పార్టీ బిజెపిని కలవరపరుస్తోంది. బంకిపూర్ నియోజకవర్గం నుంచి గెలిచినప్పటి నుంచి ప్రశాంత్ కిషోర్ చేస్తున్న వ్యాఖ్యలు కలకలం సృష్టిస్తున్నాయి. సీఎం సామ్రాట్ చౌదరిని బిజెపి అధిష్టానం త్వరలోనే గద్దె దించి మరొకరిని ముఖ్యమంత్రిని చేస్తుందని ఆయన చెప్పుకొస్తున్నారు. పైకి ఇది కేవలం ఒక సాధారణ రాజకీయ విమర్శల, అధికార పార్టీపై దాడిలా కనిపిస్తున్నప్పటికీ.. దీని వెనుక పీకే ఒక అత్యంత లోతైన రాజకీయ ఎత్తుగడను అమలు చేస్తున్నారని భావించవచ్చు. రాబోయే నాలుగేళ్ల పాటు సామ్రాట్ చౌదరిని బీహార్ ముఖ్యమంత్రిగా కొనసాగాలని ప్రశాంత్ కిషోర్ అంతర్గతంగా కోరుకుంటున్నారు. దీనికి బలమైన రాజకీయ కారణం ఉంది.

కేవలం ఆ వ్యూహంతో..

బీహార్ ముఖ్యమంత్రిగా ఉన్న నితీష్ కుమార్ తప్పుకున్నారు. ఆయన స్థానంలో బిజెపికి చెందిన సామ్రాట్ చౌదరి సీఎం గా బాధ్యతలు తీసుకున్నారు. సామ్రాట్ చౌదరి ఒక బలహీనమైన ముఖ్యమంత్రిగా బీహార్ ప్రజలకు చూపించాలన్నదే ప్రశాంత్ కిషోర్ ఆలోచన. వచ్చే ఎన్నికల నాటికి ప్రజలను ఆకట్టుకునేలా ఆయన ఎలాంటి గొప్ప పాలనా ఫలితాలను అందించలేరని ప్రశాంత్ కిషోర్ గట్టిగా నమ్ముతున్నారు. పాలనాపరమైన వైఫల్యాలు, బలహీన నాయకత్వం కొనసాగితే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సామ్రాట్ చౌదరిని లక్ష్యంగా చేసుకోవడం జన సూరజ్ పార్టీకి అత్యంత సులభమైన పనిగా మారనుంది. అందుకే అసలైన వ్యూహాన్ని ప్రయోగిస్తున్నారు ప్రశాంత్ కిషోర్. తనకు ఏది రాజకీయంగా లాభము దానికి పూర్తిగా విరుద్ధమైన డిమాండ్ను ఆయన బహిరంగంగా వినిపిస్తున్నారు.

రెండు రకాల వ్యూహాలతో..

భారతీయ జనతా పార్టీ సామ్రాట్ చౌదరిని మార్చక తప్పదు అని పీకే పదే పదే ప్రకటించడం ద్వారా.. కమలం పార్టీ అధిష్టానాన్ని ఇరకాటంలో నెట్టేశారు. దీనివల్ల ఇప్పుడు బీజేపీ ముందు కేవలం రెండు మార్గాలు మాత్రమే మిగిలాయి. అందులో ఏది ఎంచుకున్నా అంతిమంగా ప్రశాంత్ కిషోర్ కే రాజకీయ ప్రయోజనం చేకూరేలా ఉంది. పాలన వైఫల్యాలు లేదా పీకే విమర్శల ఒత్తిడికి తలొగ్గి బిజెపి నిజంగానే సామ్రాట్ చౌదరిని ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగిస్తే.. ప్రశాంత్ కిషోర్ ప్రజల్లోకి వెళ్లి నేను ముందే చెప్పాను కదా అంటూ ప్రచారం చేసుకుంటారు. సామ్రాట్ చౌదరి అసమర్థ సీఎం అని బిజెపి అధిష్టానమే ఒప్పుకుంది అని క్రెడిట్ తీసుకుంటారు. ఒకవేళ సామ్రాట్ చౌదరిని మిగతా నాలుగేళ్లు కొనసాగిస్తే.. ప్రశాంత్ అశించినట్టుగా జరుగుతుంది. బలహీనమైన ప్రత్యర్థి తో వచ్చే ఎన్నికల్లో తలపడే అవకాశం దక్కుతుంది.

సమ్మక్క సాగర్ బ్యారేజీకి ఎన్ఓసీ ఇవ్వండి

ములుగు జిల్లా తుపాకులగూడెం వద్ద గోదావరి నదిపై నిర్మించిన బహుళ ప్రయోజనాల సమ్మక్క సాగర్ బ్యారేజీకి సంబంధించి వెంటనే నిరభ్యంతర పత్రం (ఎన్ఓసీ) జారీ చేయాలని ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాయ్‌పూర్‌లో ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సమ్మక్క సాగర్ ప్రాజెక్టు సమగ్ర వివరాలను ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి వివరించి, త్వరితగతిన ఎన్ఓసీ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సీఎం విష్ణుదేవ్ సాయి సానుకూలంగా స్పందిస్తూ, ఎన్ఓసీ ప్రక్రియను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా తెలంగాణలో నీటి అవసరాలు పెరిగే అవకాశం ఉందని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రజల తాగు, సాగునీటి అవసరాల నిమిత్తం సమ్మక్క సాగర్ బ్యారేజీలో నీటిని నిల్వ చేసుకునేందుకు అనుమతించాలని, మిగిలిన క్లియరెన్సుల విషయంలోనూ సహకరించాలని కోరారు. కరవు ప్రభావిత, వెనుకబడిన, గిరిజన ప్రాంతాల అవసరాలను తీర్చేందుకు గోదావరి జలాలను వినియోగించుకోవడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. గతంలో ఈ ప్రాజెక్టును కాంతనపల్లి వద్ద ప్రతిపాదించగా, అక్కడ 11,408 ఎకరాల భూమి ముంపునకు గురయ్యే పరిస్థితి ఉండేది. దీనివల్ల 17 ఆదివాసీ గ్రామాలు మునిగిపోవడంతో పాటు భద్రత, మౌలిక వసతులపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఏర్పడింది. దాంతో ముంపు తీవ్రతను కనిష్ఠ స్థాయికి తగ్గించేందుకు బ్యారేజీ నిర్మాణ ప్రదేశాన్ని తుపాకులగూడెంకు మార్చినట్లు ముఖ్యమంత్రి వివరించారు. ప్రాజెక్టు ప్రభావంపై అధ్యయనం జరిపేందుకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కోరిన మేరకు తెలంగాణ సర్కార్ రూ. 9.883 కోట్లను ఏప్రిల్‌లోనే చెల్లించింది. అనంతరం క్షేత్రస్థాయి అధ్యయనం పూర్తి చేసిన ఐఐటీ ఖరగ్‌పూర్ తన నివేదికను జూలై 30న ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి అందజేసింది. తుపాకులగూడెం వద్ద బ్యారేజీ నిర్మించడం వల్ల ఛత్తీస్‌గఢ్ పరిధిలో కేవలం 33 ఎకరాల భూమి మాత్రమే ముంపునకు గురవుతుందని ఈ నివేదిక స్పష్టం చేసింది. అత్యంత భారీ వరదలు వచ్చిన సందర్భంలో కూడా ఈ ముంపు ప్రాంతం 100 ఎకరాలకు మించదని తేలింది. తుపాకులగూడెం వద్ద ఇప్పటికే సమ్మక్క సాగర్ బ్యారేజీ నిర్మాణం పూర్తయింది. పూర్తిస్థాయి నీటిమట్టం +83 మీటర్ల వద్ద ఈ బ్యారేజీ నిల్వ సామర్థ్యం 6.94 టీఎంసీలుగా ఉంది. ఛత్తీస్‌గఢ్ భూభాగంలో అవసరమైన భూసేకరణ, పరిహారం, పునరావాస చర్యలకు సంబంధించి నిబంధనల ప్రకారం నిధులు చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

వివాదంలోకి విజయా డెయిరీ!



(మొదటి పేజీ తరువాయి)

పాలడుగుల నాని, నందిగామ డైరెక్టర్ నాగేశ్వరరావు, మైలవరం డైరెక్టర్ శైలజల ఎన్నికను సవాల్ చేస్తూ దాఖలైన పిటీషన్ల పై విచారణ చేపట్టిన హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. నిబంధనల ప్రకారం బోర్డు సమావేశం, ఎన్నికల నిర్వహణకు కనీసం 10 మంది సభ్యుల కోరం ఉండాల్సి ఉండగా.. కేవలం ఎనిమిది మంది సభ్యులతోనే ఎన్నిక నిర్వహించడానికి న్యాయస్థానం తప్పు పట్టింది. ఈ మేరకు కీలక ఆదేశాలు ఇచ్చింది.

కొద్ది నెలల కిందట..

ఏడేళ్లుగా విజయ డైరీ చైర్మన్గా కొనసాగుతున్న చలసాని ఆంజనేయులు నాటకీయ రాజీనామాతో ఈ వ్యవహారం మలుపు తిరిగింది. ఆయన రాజీనామా చేయమని హై కమాండ్ ఆదేశించినా చేయలేదు. చివరకు మంత్రులు కొల్లు రవీంద్ర, పార్థసారథి రంగంలోకి దిగి చర్చలు జరిపారు. ఆంజనేయులు అస్వస్థతకు గురై ఆస్పత్రి బెడ్ పైనుంచి తన చైర్మన్, డైరెక్టర్ పదవులకు రాజీనామా చేశారు. ఆ తర్వాత ఏర్పడిన ఖాళీలో భాగంగా గన్నవరం మాజీ ఎమ్మెల్యే దాసరి బలవర్ధన్ రావును ఏకగ్రీవ చైర్మన్గా ఎన్నుకున్నారు. అయితే ఈ డైరెక్టర్ల ఎన్నిక ప్రక్రియలోనే నిబంధనల ఉల్లంఘన జరిగిందంటూ ప్రత్యర్థి వర్గం హైకోర్టును ఆశ్రయించింది.

ఆ పిటిషన్ తో..

ఐదుగురు బోర్డు సభ్యులపై పోటీ చేసిన అభ్యర్థులను ఎన్నికల అధికారులు కావాలని డిఫాల్టర్లుగా ప్రకటించి అనర్హులుగా తేల్చారని.. తద్వారా ఏకగ్రీవ ఎన్నికలకు మార్గం సుగమం చేసుకున్నారని పిటిషనర్లు ఆరోపించారు. దీనికి తోడు బోర్డు ఏర్పాటుకు, చైర్మన్ ఎన్నికకు అవసరమైన పదిమంది సభ్యుల కోరం లేకుండా కేవలం ఎనిమిది మంది హాజరుతోనే బలవర్ధన్ రావు ఎన్నుకోవడం సహకార సంఘాల నిబంధనలకు విరుద్ధమని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం చైర్మన్ తో సహా ఐదుగురు ఎన్నిక చల్లదని తీర్పు చెప్పింది.

సుదీర్ఘ చరిత్ర..

విజయ డైరీ కి సుదీర్ఘ చరిత్ర ఉంది. 1960లో ఇది ఏర్పాటయింది. పాడి రైతుల సంక్షేమం కోసం, నాణ్యమైన పాలు, పాల ఉత్పత్తులను ప్రజలకు అందించడానికి ఏర్పాటు చేసిన సహకార సంస్థ ఇది. సుదీర్ఘకాలం దీనికి చైర్మన్గా మండల జానకి రామయ్య వ్యవహరించారు. 27 సంవత్సరాల పాటు ఆయన పదవిలో కొనసాగారు. గత ఏడాది కన్నుమూశారు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ ఒత్తిళ్లతో బలవర్ధన్ రావు చైర్మన్ గా వ్యవహరిస్తూ డైరెక్టర్ల నియామకం జరిగింది. కానీ ఇప్పుడు హైకోర్టు షాక్ ఇచ్చింది. మరి దీనిపై ఎలా ముందుకు వెళ్తుందో ప్రభుత్వం చూడాలి.

మోడీ తల్లికి ఆలయం!



గుడేకల్ గ్రామంలో ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తి హీరా బెన్ మోదీ పేరుతో ఓ భారీ ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సుమారు అర ఎకరం స్థలంలో పాలరాతి విగ్రహంతో నిర్మిస్తున్న ఈ మాత శ్రీ మందిరానికి ఆదోని బిజెపి ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి స్వయంగా భూమి పూజ చేశారు. విధేయత ప్రదర్శనలు తెలుగువారు తక్కువ కాదు అని చాటి చెప్పారు.

రాజకీయ వైరం మరిచి..

ఈ ఆలయ నిర్మాణంలో మరో విశిష్టత దాగివుంది. రాజకీయ వైరాన్ని మరిచి వైసిపి నాయకులు సైతం ఈ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. అయితే ఇక్కడ టిడిపి కంటే కమలం, గ్లాసు, ఫ్యాన్ పార్టీల స్థానిక నేతలు ఒక్కటై ప్రధాని మాతృమూర్తికి గుడి కట్టి బృహత్తర కార్యక్రమానికి జై కొట్టడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. నియోజకవర్గంలో మౌలిక వసతులకు నిధులు లేవు కానీ.. ఢిల్లీ అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకోవడానికి మాత్రం పార్టీలకు అతీతంగా చందాలు వేసుకుని మరి గుడులు కట్టేస్తున్నారు అంటూ సోషల్ మీడియాలో సెటైర్లు పడుతున్నాయి.

ప్రత్యేకంగా విగ్రహం..

అయితే కొత్తగా నిర్మిస్తున్న ఈ ఆలయంలో ప్రధాని తల్లి విగ్రహాన్ని కూడా ప్రతిష్టిస్తున్నారు. శివుడు, రాముడు, వినాయకుడి మందిరాలతో పాటు ప్రధాని తల్లి విగ్రహాన్ని కూడా ప్రతిష్టిస్తుండడం విశేషం. మరోవైపు నిర్వాహకులు ఈ ప్రాంగణంలో గోశాల, అనాధాశ్రమం కూడా నిర్మిస్తున్నామని సేవా రంగు పులుముతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం ఇది పక్కా రాజకీయ భక్తి ప్రదర్శనగానే కనిపిస్తోంది.

ఐ తమిళనాడుకు క్రాస్..

రాజకీయ నేతలతో పాటు సినీ ప్రముఖులకు తమిళనాడులో ఎక్కువగా గుడులు కడుతుంటారు. ఆ సంస్కృతి ఏపీలో మాత్రం లేదు. ఇప్పుడు బిజెపి దానికి తెరలేపింది. అయితే ఇది రాజకీయ విధేయత కోసమే చేస్తున్న పని అని సెటైర్లు పడుతున్నాయి. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా కేంద్రంలోని పెద్దల గుడ్ లుక్స్ లో పడాలంటే ఏ స్థాయి కైనా వెళ్ళవచ్చని ఆదోని నేతలు నిరూపించారు. మొత్తానికి అయితే అభివృద్ధి పనుల విషయంలో ఎప్పుడూ విభేదించుకునే మూడు పార్టీల నేతలు.. ప్రధాని తల్లికి ఆలయం కట్టే విషయంలో మాత్రం తమ ఐక్యత చాటుకున్నారు.



రేవంత్ సొంత టీం!

(మొదటి పేజీ తరువాయి)

అనుగుణంగా సామాజిక, ప్రాంతీయ సమీకరణలను సమన్వయం చేసుకుంటూ జాబితాను రూపొందించే స్వేచ్ఛ సీఎం రేవంత్ రెడ్డి కే లభిస్తుంది. పార్టీలో కొందరు సీనియర్లు, ఇతర నేతల నుంచి వచ్చే ఫిర్యాదులు కంటే.. రాబోయే రెండేళ్ల పాలన , ఎన్నికల వ్యూహాలకే హై కమాండ్ ప్రాధాన్యం ఇస్తుందని పార్టీ వర్గాల సమాచారం.

అంత సులువు కాదు..

తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ అనేది అంత సులువు కాదు. సీనియర్ ఎమ్మెల్యేలతో పాటు యువ నాయకుల నుంచి తీవ్ర స్థాయిలో పోటీ నెలకొనడం నాయకత్వానికి కత్తి మీద సాము. ఒక వర్గానికి లేదా ప్రాంతానికి అవకాశం కల్పిస్తే.. మిగిలిన ఆశావహుల్లో



అసంతృప్తి తలెత్తే అవకాశం ఉంది. అందుకే అధిష్టానం, ముఖ్యమంత్రి ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాల ప్రాతినిధ్యం, సామాజిక న్యాయం, పార్టీ క్రమశిక్షణ వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని తుది నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి. అయితే ఇప్పుడు మరోసారి తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నా.. రేవంత్ రెడ్డికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాల్సిన అవసరం ఉంది. మరోసారి అధికారంలోకి తెచ్చేందుకు తన డ్రీమ్ టీం ను రేవంత్ రంగంలోకి దించనున్నారు. క్యాబినెట్లో తనదైన కూర్పు ద్వారా ప్రజల్లోకి బలంగా వెళ్లి.. విపక్షాలు ఎదగకుండా చేసే ప్రయత్నం చేస్తారని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే భారత్ సమ్మిట్ విజయవంతం కావడం.. రాహుల్ గాంధీ సైతం మంత్రివర్గ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆశావహులు ఎవరి ప్రయత్నాల్లో వారు తల మునకలై ఉన్నారు.

కాలుష్యంలో ఢిల్లీ!

ఒక గ్యాస్ ఛాంబర్ గా మార్చేస్తున్న వాయు కాలుష్యం విపత్తు వెనుక అసలు కారణాలు ప్రభుత్వాలు, పాలకులకు తెలుసు. అయితే ఈ సమస్య తెలిసిన ప్పటికీ.. పౌరుల శ్వాసను, చిన్నారుల ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్న ఈ సంక్షోభంపై కఠిన నిర్ణయాలు తీసుకోవడం పాలకవర్గాల నేరపూరిత ఉదాసీనతకు నిదర్శనం. ఈ ఏడాది పంజాబ్లో పంట వ్యర్థాలు దహనం తగ్గిందన్న సంతృప్తి.. దీపావళి నాటికి ఒక్కసారిగా తలకిందులైంది. నవంబర్ 8న ఒక్కరోజే పంజాబ్లో ఏకంగా 1152 వ్యవసాయ క్షేత్రాల్లో మంటలు చెలరేగడం.. దీనికి తోడు సుప్రీంకోర్టు ఆదేశాలను సైతం తుంగలో తొక్కుతూ అర్ధరాత్రి వరకు అడ్డు అదుపు లేకుండా కాల్చిన బాణాసంచా పొగ తోడై ఢిల్లీని విషపూరిత పొగ మంచు గుప్పెట్లోకి నెట్టాయి. గాలి నాణ్యత సూచి ప్రమాదకరస్థాయిని దాటి సివియర్ ప్లస్ క్యాటగిరిలోకి పడిపోయింది.

విమర్శలతో సరి..

అయితే ఈ వాయు కాలుష్యం పై పరిష్కార మార్గం చూపించాల్సిన ప్రభుత్వాలు, ప్రతిపక్షాలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు. పంజాబ్ ను ఏలుతున్న ఆమ్ ఆద్మీ పార్టీ కేంద్రంతో పాటు చుట్టుపక్కల రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బిజెపి పరస్పరం ఒకరిపై ఒకరు బురద జల్లుకోవడానికి ప్రాధాన్యమిస్తున్నాయి. ఢిల్లీ కాలుష్యానికి పంజాబ్ రైతులే కారణం అని ఒకరంటే.. కేంద్ర ప్రభుత్వ వైఫల్యం, ఢిల్లీ స్థానిక కాలుష్యమే అసలు సమస్యని మరొకరు ఎదురుదాడికి దిగుతున్నారు. మధ్యలో కూర్చున్న కేంద్ర ప్రభుత్వ పర్యావరణ విభాగం కేవలం ఉన్నత స్థాయి సమీక్షల ప్రకటనలతో చేతులు దులుపుకుంటుంది. కోట్లు ఎన్ని తీవ్రమైన వ్యాఖ్యలు చేసిన.. నిబంధనలను క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన పోలీస్, మునిసిపల్ యంత్రాంగాలు పాలకుల రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు.

కఠిన చర్యలేవి?

ఓటు బ్యాంకు రాజకీయాలతోనే ఈ కాలుష్యంపై నిర్లక్ష్యం చేస్తున్నాయి రాజకీయ పార్టీలు. పంట వ్యర్థాలను దహనం చేసే రైతులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటే.. పంజాబ్ తో పాటు హర్యానా గ్రామీణ వాటర్లు ఎక్కడ దూరం అవుతారో నన్న భయం ఆయా రాష్ట్రాల్లో ఉన్న అధికార పార్టీలను వెంటాడుతోంది. యంత్రాల కొనుగోలుకు రాయితీలు, వ్యర్థాల నిర్వహణకు ప్రత్యామ్నాయ మార్గాలు అందుబాటులో ఉన్నప్పటికీ.. వాటిని పూర్తిస్థాయిలో రైతులకు చేర్చడంలో రాజకీయ సంకల్పం కొరవడింది. మరోవైపు బాణసంచా పై నిషేధాన్ని అమలు చేస్తే అది మతపరమైన, సాంప్రదాయక మనోభావాలను దెబ్బతీస్తుందన్న భయంతో ఢిల్లీ పరిసరాల్లో ఎన్ఫోర్స్మెంట్ అధికారులు కళ్ళు మూసుకుంటున్నారు. మనుషులు పీల్చే స్వచ్ఛమైన గాలిని కూడా రాజకీయాలకు ముడిపెట్టి సమాజ ఆరోగ్యాన్ని బలిపీఠం ఎక్కిస్తున్నారు. సామాన్య పౌరుల్లో సరికొత్త చైతన్యం కనిపించాల్సిన చారిత్రాత్మక అవసరం ఏర్పడింది ఇప్పుడు.

ఇక రామోజీ అవార్డ్స్!

(మొదటి పేజీ తరువాయి)

దేశవ్యాప్తంగా జల్లెడ పట్టి..

అయితే సాధారణంగా చాలా సంస్థలు పురస్కారాలను అందిస్తుంటాయి. కొంద రు గుర్తింపు కోసం చేస్తుంటారు అన్న విమర్శలు కూడా ఉన్నాయి. కేవలం ప్రముఖులకు, సెలబ్రిటీలకు ఎక్కువగా అవార్డులను కట్టబెడుతుంటారు. కానీ రామోజీ గ్రూప్ వారసులు మాత్రం అందుకు విరుద్ధంగా ఆలోచన చేశారు. అత్యంత పారదర్శకమైన మార్గాన్ని ఎంచుకున్నారు. దేశవ్యాప్తంగా తమ మీడియా నెట్వర్క్ ద్వారా సమాజ హితులు, విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చే వారిని గుర్తించారు. అటువంటి వారి ని అవార్డ్స్ కోసం ఎంపిక చేశారు. నిపుణుల కమిటీతో వడబోసి మరి ఎంపిక చేయడం విశేషం. విజేతలకు జ్ఞాపికతో పాటు ఒక్కొక్కరికి పది లక్షల రూపాయల నగదు బహుమతిని అందించి సత్కరించారు. కేవలం నిస్వార్థ సేవకు వారి ఇస్తున్న గౌరవం అభినందనీయం.

అతిరథ మహారథులు హాజరు..

రామోజీరావు 90వ జయంతి సందర్భంగా విజయవాడ వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో తొమ్మిది మంది ప్రస్థానాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం. కళలు– సంస్కృతిలో అంధ గాయని వై కోమ్ విజయలక్ష్మి, తన శారీరక పరిమితులను అధిగమించి వైద్యుడిగా ఎదిగిన యూత్ ఐకాన్ డాక్టర్ గణేష్ బరయ్య, సైన్స్ అండ్ టెక్నాలజీలో డాక్టర్ అర్జున్ అరుణాచలం, నిస్వార్థ సామాజిక సేవకు దేవేంద్ర కుమార్ గుప్తా, ఒడిస్సా మారుమూల గిరిజన గ్రామాల్లో వైద్య వెలుగులు నింపుతున్న డాక్టర్ జమ్మ ఎడాసరి, విద్యారంగంలో మైత్రేయి జిచ్కర్, గ్రామీణాభివృద్ధి వ్యవసాయంలో పొదిలి రాజశేఖర్ రాజు, మహిళా సాధికారత లో డాక్టర్ వి రుక్మిణీరావు, పర్యావరణ, సామాజిక న్యాయ పోరాట జర్నలిజంలో ఎం సుచిత్ర లను గుర్తించి పురస్కారాలు అందించారు. ఈ అవార్డుల ఎంపిక కమిటీలో 9 మందిలో ఐదుగురు మహిళలే ఉండడం విశేషం. గత ఏడాది ఏడు విభాగాలతో రామోజీ ఫిలిం సిటీ లో ప్రారంభమైన ఈ పురస్కారాలను.. ఈ ఏడాది విద్య, వైద్య ఆరోగ్య రంగాలను కూడా జత చేసి తొమ్మిది భాగాలకు వర్తింపజేయడం విశేషం.

రాష్ట్ర పండుగగా..

అవార్డుల ప్రధానోత్సవానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వంటి అగ్రనేతలు హాజరయ్యారు. రామోజీరావు జయంతిని ఏపీ రాష్ట్ర పండుగగా ప్రకటించడం గొప్ప గౌరవం. రామోజీరావు వారసత్వాన్ని కేవలం ఆస్తుల రూపంలోనే కాకుండా.. ఆయన నమ్మిన విలువలు, సామాజిక బాధ్యత రూపంలో ముందుకు తీసుకెళుతున్న రామోజీరావు వారసుల కృషి నిజంగా అభినందనీయం. సమాజంలో మంచి చేసే వారిని గుర్తించి గౌరవిస్తే.. మరికొందరు ఆ బాటలో నడుస్తారనే రామోజీరావు గారి ఆలోచనలకు ఈ పురస్కారాలు సార్థకత చేకూరుస్తాయి.

జగ్గారెడ్డితో ఫోటో దిగేందుకు సైకిళ్లపై వచ్చిన చిన్నారులు



వీరభద్రనగర్ కాలనీ నుంచి ఐబీ గెస్ట్‌హౌస్‌కు చేరుకున్న పది మంది పిల్లలు

చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించి ఫోటోలు దిగిన జగ్గారెడ్డి

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 17: తమ అభిమాన నాయకుడు జగ్గారెడ్డితో ఒక్క ఫోటో దిగాలన్న చిన్నారుల కోరిక నెరవేరింది. సంగారెడ్డి పట్టణంలోని వీరభద్రనగర్ కాలనీకి చెందిన పది మంది చిన్నారులు సోమవారం సాయంత్రం సైకిళ్లపై ఐబీ గెస్ట్‌హౌస్‌కు చేరుకుని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని కలిశారు. సాయంత్రం 7 గంటల సమయంలో జగ్గారెడ్డి ఐబీ గెస్ట్‌హౌస్‌లో ఉన్నారన్న విషయం తెలుసుకున్న చిన్నారులు ఆయనతో ఫోటో దిగాలన్న ఉత్సాహంతో సైకిళ్లపై అక్కడికి చేరుకున్నారు. తనను కలిసేందుకు ప్రత్యేకంగా వచ్చిన చిన్నారులను చూసిన జగ్గారెడ్డి వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. ఏం చదువుతున్నారు? ఏ పాఠశాలకు వెళ్తున్నారు? ఎక్కడి నుంచి వచ్చారు? అంటూ సరదాగా ప్రశ్నిస్తూ కొద్దిసేపు వారితో గడిపారు. అనంతరం చిన్నారులందరితో కలిసి ఫోటోలు దిగారు. తమ అభిమాన నాయకుడితో ఫోటోలు దిగాలన్న కోరిక నెరవేరడంతో పిల్లలు ఆనందం వ్యక్తం చేశారు. జగ్గారెడ్డికి కృతజ్ఞతలు తెలిపి తిరిగి సైకిళ్లపై ఇళ్లకు బయలుదేరారు. రాజకీయ కార్యక్రమాలు, ప్రజా సమస్యలతో నిత్యం బిజీగా ఉండే జగ్గారెడ్డి చిన్నారుల కోసం సమయం కేటాయించి వారితో ఆప్యాయంగా ముచ్చటించడం ఈ సందర్భంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



పర్వేద గ్రామానికి 22 కొత్త చేయూత పింఛన్లు మంజూరు

20 మంది వితంతువులకు, ఇద్దరు దివ్యాంగులకు పింఛన్లు సర్పంచ్ సురేందర్ గౌడ్:ఉపసర్పంచ్ సునీత వెంకట్ రెడ్డి

క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : శంకర్‌పల్లి:పేద, నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అండగా నిలుస్తున్నాయని పర్వేద గ్రామ సర్పంచ్, శంకర్‌పల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు సురేందర్ గౌడ్ అన్నారు. శంకర్‌పల్లి పట్టణంలోని మనీ గార్డెన్‌లో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య చేతుల మీదుగా పర్వేద గ్రామానికి నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సురేందర్ గౌడ్ మాట్లాడుతూ.. పర్వేద గ్రామంలో అర్హులైన 20 మంది వితంతువులకు, ఇద్దరు దివ్యాంగులకు కలిపి మొత్తం 22 నూతన చేయూత పింఛన్లు మంజూరు కావడం సంతోషకరమని తెలిపారు. పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు ప్రభుత్వం తరఫున ఆర్థిక భరోసా లభిస్తుందని పేర్కొన్నారు. గ్రామంలో అర్హత ఉండి పింఛన్లు పొందని వారు ఎవరైనా ఉంటే వారి సమస్యలను గుర్తించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తానని సురేందర్ గౌడ్ తెలిపారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో ముందుకు సాగుతామని ఆయన పేర్కొన్నారు.

సంగారెడ్డిలో యూఐడీఏఐ ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం

ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.. ఆధార్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 17: ప్రజలకు ఆధార్ సేవలను మరింత సులభంగా, వేగంగా అందించాలనే లక్ష్యంతో సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన యూఐడీఏఐ ఆధార్ సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆధార్ నమోదు, చిరునామా, మొబైల్ నంబర్, ఇతర వివరాల మార్పులు, నవీకరణ వంటి సేవలు ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. వృద్ధులు, మహిళలు, చిన్నారులు, దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఆధార్ సేవా కేంద్రంలో అందుబాటులో ఉన్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




GHMC
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
4 | బుధవారం | 18-11-2026

రైతులు, వ్యవసాయ కూలీల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

నిజంపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన హరీశ్ రావు

నారాయణఖేడ్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 17: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజంపేటలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు, స్థానికులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు, తాగునీరు, రైతు సంక్షేమ పథకాల అమలుపై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. మెగ్యనాయక్ తండాలో మిషన్ భగీరథ నీరు రావడం లేదని, నల్లవాగు, నిజాంసాగర్‌లో నీరు అందుబాటులో ఉన్నందున ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు వెంటనే తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. నారాయణఖేడ్ ప్రాంతం నుంచి మళ్లీ వలసలు ప్రారంభమయ్యాయని విమర్శిస్తూ, అమలు చేయని పథకాలకు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీల పేర్లు పెట్టడం ఎందుకని ప్రశ్నించారు. ఇవ్వని పథకాలకు నీ పేరు పెట్టుకో రేవంత్ రెడ్డి అంటూ వ్యాఖ్యానించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రైతు బీమా పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం సక్రమంగా కొనసాగించి,



మృతిచెందిన రైతుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వ్యవసాయ కూలీలకు రూ.12 వేల ఆర్థిక సహాయాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, వ్యవసాయ కూలీల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు గోసుల శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి, క్రాంతి కిరణ్, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సంగారెడ్డిలో ఏడీఎంఎస్ ఎలక్ట్రిక్ బైక్ షోరూమ్ ప్రారంభం

ప్రారంభించిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

రూ.75 వేల నుంచి లక్ష రూపాయల వరకు వివిధ మోడళ్లు

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 17: సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్డులో బీఎస్ఎన్ఎల్ కార్యాలయం పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఏడీఎంఎస్ ఎలక్ట్రిక్ బైక్ షోరూమ్‌ను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి ప్రారంభించారు. కంది మండలం చేర్యాల గ్రామానికి చెందిన వెంకట్ ఏర్పాటు చేసిన ఈ షోరూమ్‌ను ప్రారంభించిన జగ్గారెడ్డి వివిధ మోడళ్ల ఎలక్ట్రిక్ బైక్‌లను పరిశీలించి వాటి పనితీరు, బ్యాటరీ సామర్థ్యం, చార్జింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ.. రూ.75 వేల నుంచి రూ.లక్ష వరకు వివిధ మోడళ్ల బైక్‌లు అందుబాటులో ఉన్నాయని, ఒక్కసారి పూర్తిగా చార్జింగ్ చేస్తే సుమారు 100 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు కూన సంతోష్, కంది మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మొగులయ్య, కాంగ్రెస్ నాయకులు, షోరూమ్ నిర్వాహకులు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

తలకొండపల్లిలో గంజాయి పట్టివేత.. ముగ్గురు యువకుల అరెస్ట్



క్రైమ్ మిర్రర్ ఆమనగల్లు (తలకొండపల్లి): బైక్‌పై అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముగ్గురు యువకులను తలకొండపల్లి పోలీసులు మంగళవారం మధ్యాహ్నం చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితుల వద్ద నుంచి గంజాయితో పాటు వాహనం, సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు.తలకొండపల్లి ఇన్‌స్పెక్టర్ వి. జానకిరామ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గంజాయి రవాణా జరుగుతోందన్న నమ్మదగిన సమాచారంతో ఎస్ఐ కె. శేఖర్ తన సిబ్బందితో కలిసి తలకొండపల్లి ఎక్స్ రోడ్ వద్ద నిఘా పెట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా బైక్‌పై వస్తున్న ముగ్గురు యువకులను అడ్డుకుని తనిఖీ చేశారు. వారి వద్ద 137 గ్రాముల గంజాయి లభించడంతో వెంటనే అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన నిందితులను కొంగర తండాకు చెందిన కొల రాహుల్, దేవరీ శివ, గుమ్మడివెల్లి గ్రామానికి చెందిన సభావత్ సాయికుమార్‌గా పోలీసులు గుర్తించారు. వారి వద్ద నుంచి 137 గ్రాముల గంజాయి, ఒక ద్విచక్ర వాహనం, మూడు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ పేర్కొన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

సిద్దిపేటలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయండి

కాంగ్రెస్ నాయకుడు అజీజ్ ఖురేషి



హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 17: ఈ నెల 19న సిద్దిపేటలో నిర్వహించనున్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని హత్నూర మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు అజీజ్ ఖురేషి పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం 5 గంటలకు జరిగే ఈ సభకు ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి కీలక సందేశం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. సర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి నాయకత్వంలో నిర్వహించే ఈ బహిరంగ సభకు హత్నూర మండలంలోని ప్రతి గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మైనార్టీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, కిసాన్ కాంగ్రెస్ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని అజీజ్ ఖురేషి విజ్ఞప్తి చేశారు.

సంగారెడ్డిలో ఘనంగా ప్రారంభమైన ప్రభుత్వ వైద్య కళాశాల క్రీడా సంబరాలు

విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, ఐకమత్యం, నాయకత్వ లక్షణాల పెంపునకు 'యుఫోరియా--26'



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 17: సంగారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వార్షిక క్రీడా మహోత్సవం 'యుఫోరియా--26' ఘనంగా ప్రారంభమైంది. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, ఐకమత్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని పెంపొందించడమే ఈ క్రీడా మహోత్సవం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని క్రీడా సంబరాలకు శ్రీకారం చుట్టారు. వైద్య విద్య కేవలం చదువుకే పరిమితం కాకుండా శారీరక దృఢత్వం, మానసిక ఆరోగ్యం, సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ఈ కార్యక్రమం సందేశాన్నిచ్చింది. ఈ సందర్భంగా వివిధ క్రీడా పోటీలను నిర్వహించి విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు పరస్పర స్నేహభావం,



జట్టుగా పనిచేసే నైపుణ్యాలను పెంపొందించనున్నారు. వైద్య విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు ఎంతో అవసరమని, చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచాలని నిర్వాహకులు సూచించారు. విద్యార్థుల ఉత్సాహం, ఉల్లాసం, ప్రతిభాపాటవాలతో యుఫోరియా--26 క్రీడా మహోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగనుంది. ఆడండి.. గెలవండి.. స్ఫూర్తిగా నిలవండి! అనే నినాదంతో క్రీడా సంబరాలు ముందుకు సాగుతున్నాయి.

పిరమిడ్ ధ్యానం ద్వారా అనేక సత్ఫలితాలు

ప్రతి ఒక్కరూ. పిరమిడ్ ధ్యాన బోధన నేర్చుకోవాలి. ఎన్న లక్ష్మారెడ్డి..... ధ్యాన బోధకులు

చండూరు,క్రైమ్ మిర్రర్: మారుతున్న కాలానికి అనుగుణంగా జీవన విధానం మనిషికి అణువణువునా అనేక సమస్యల వలయంలో పోరాడుతూ ఆర్థిక సమస్యల పరంగా గాని.... మానసిక సమస్యల పరంగా గాని అనేక ఆటపాట్లు ఎదుర్కోవాల్సి వస్తుంది. తన మనుగడ సాధించడం కోసం. తనపై ఆధారపడిన కుటుంబం కోసం అనేక రకాల స్వార్థంతో కూడిన జీవన విధానం ఎన్నుకోవడం జరుగుతుంది. ఈ సమస్యల వలయంలో చిక్కుకొని తన ఆరోగ్యాన్ని చక్కదిద్దుకోలేక సమస్యల వనంలో చితికి పోతున్నారు. ఈ సమాజంలో ధ్యానం అనే బోధనలో తన జీవన మార్గాన్ని పయనిస్తే అనేక రకమైన ఆరోగ్య సమస్యలు తొలగిపోయి మానసిక కొంగు బాట్లు జయించి తల్లి గర్భంలో నుంచి జన్మించినప్పుడు మానవుని శరీరం ఏ విధంగా నిస్వార్థంతో ఉంటుందో. ఆ రకంగా తన శరీరాన్ని జయించగలుగుతారు. ప్రతి ఒక్క మనిషి ధ్యానం అనమని బోధనలో కొనసాగితే సత్ప్రవర్తనతో నిస్వార్థంగా జయించగలుగుతారని చండూరు మున్సిపల్ పరిధిలో జ్ఞాన బోధన నిర్వహిస్తున్న యన్న లక్ష్మారెడ్డి అనే జిరాక్స్ సెంటర్ నిర్వహించే వ్యక్తి తన చిన్ననాటి నుంచే బోధనపై ఆసక్తితో పిరమిడ్ ద్యాన సాధన నేర్చుకోవడం జరిగింది. తనకు తెలిసిన విద్యను అనేకమందికి పంచాలని సంకల్పంతో. తన జిరాక్స్ నిర్వహించే షాప్ లోనే జ్ఞాన బోధన నిర్వహించడం జరుగుతుంది. 41 రోజుల పాటు నిరంతరంగా ధ్యాన మహా సంకల్ప యజ్ఞం, ఆత్మజ్ఞాన బోధన కార్యక్రమాలను నిర్వహించి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో అనేకమంది పాల్గొని



ధ్యాన సాధన ద్వారా మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం, సానుకూల ఆలోచనా విధానాన్ని అలవర్చుకున్నారు. కొందరు తమ వ్యక్తిగత, కుటుంబ, మానసిక ఒత్తిళ్లను ఎదుర్కోవడంలో ధ్యానం ఎంతో తోడ్పడిందని తమ అనుభవాలను పంచుకున్నారు. లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ వ్యాపారం ఒక్కటే జీవితం కాదు... సమాజానికి ఉపయోగపడే మంచి సేవ చేయడం కూడా మన బాధ్యత అని నేను నమ్ముతున్నాను. బ్రహ్మర్షి పితామహా పత్రీజీ గారి దివ్య స్ఫూర్తితో, ప్రతి ఒక్కరికీ ధ్యానం చేరాలనే సంకల్పంతో ఈ చిన్న ప్రయత్నం ప్రారంభించాను. నా ఆశయం ఒక్కటే ప్రతి ఒక్కరూ ధ్యానం అలవాటు చేసుకోవాలి, ఆరోగ్యంగా, ఆనందంగా, ప్రశాంతంగా జీవించాలి. ప్రతి గ్రామంలో ధ్యాన కేంద్రాలు ఏర్పడాలి. నా ఈ ప్రయత్నం చూసి మరొక పదిమంది స్ఫూర్తి పొంది తమ ప్రాంతాల్లో ధ్యాన కేంద్రాలు ప్రారంభిస్తే అదే నాకు నిజమైన విజయంగా భావిస్తాను. సమాజంలో ధ్యాన చైతన్యం పెంపొందించడమే నా లక్ష్యం అని తెలియజేశారు.




కార్మికుడి కుటుంబానికి అండగా ఎమ్మెల్యే జీఎంఆర్

పరిశ్రమలో గుండెపోటుతో మృతి చెందిన కార్మికుడు

మృతుని కుటుంబానికి రూ.29 లక్షల పరిహారం అందజేత

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 17: పరిశ్రమలో విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్) అండగా నిలిచారు. పరిశ్రమ యాజమాన్యంతో చర్చలు జరిపి బాధిత కుటుంబానికి రూ.29 లక్షల నష్టపరిహారం అందించి ఆర్థిక భరోసా కల్పించారు. వివరాల్లోకి వెళ్తే.. శ్రీకాకుళం జిల్లాకు చెందిన జి. దానయ్య గత కొంతకాలంగా పాశమైలారం పారిశ్రామికవాడలోని ల్యాం టఫ్ పరిశ్రమలో కార్మికుడిగా విధులు నిర్వహిస్తూ కుటుంబంతో కలిసి స్థానికంగా నివసిస్తున్నారు. ఈ క్రమంలో అక్టోబర్ 5వ తేదీన పరిశ్రమలో విధులు నిర్వహిస్తున్న సమయంలో గుండెపోటుతో మృతి చెందారు. దీంతో తమ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ మృతుడి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే జీఎంఆర్‌ను ఆశ్రయించారు. స్పందించిన ఎమ్మెల్యే పరిశ్రమ యాజమాన్యంతో చర్చించి రూ.29 లక్షల నష్టపరిహారం మంజూరు చేయించారు. ఈ మేరకు మంగళవారం పటాన్‌చెరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మృతుడి కుటుంబ సభ్యులకు పరిహారం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మినీ ఇండియాగా పేరొందిన పటాన్‌చెరు నియోజకవర్గంలో కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం సంక్షేమ సంఘం నాయకులు భాస్కర్, వాసు తదితరులు పాల్గొన్నారు.

నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ.....



క్రైమ్ మిర్రర్ గచ్చిబౌలి: గచ్చిబౌలి డివిజన్ కాజగూడ చెరువు వద్ద ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో పీ ఏ సీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని, శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని 1080 మంది లబ్ధిదారులకు చేయూత పింఛన్ మంజూరు పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, చేయూత అంటే కేవలం పింఛన్ కాదు, పేదోళ్లకు భరోసా అన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, కల్లుగీత, చేనేత కార్మికులకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గారు రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నారని తెలిపారు.శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మొత్తం 3,149 మందికి పింఛన్లు మంజూరయ్యాయి. శేరిలింగంపల్లి సర్కిల్ - 1080, చందానగర్ - 957, ఆల్విన్ కాలనీ - 1112.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి, డీసీ ఇస్లావత్ సేవా, యాదవ్ కో ఆపరేటివ్ చైర్మన్ రఘునాథ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు హమీద్ పటేల్, రాగం నాగేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లిలో 4,092 మందికి కొత్త పింఛన్లు.. నేడు పంపిణీ

అర్హులైన పేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం


సర్కిళ్ల వారీగా లబ్ధిదారుల వివరాలు వెల్లడించిన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి

ఆంజనేయనగర్ కమ్యూనిటీ హాల్‌లో నేడు మధ్యాహ్నం 3 గంటలకు కార్యక్రమం

ముఖ్య అతిథులుగా మంత్రి శ్రీధర్ బాబు, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి

త్వరలో అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు, సంక్షేమ పథకాలు అందిస్తామని వెల్లడి

కూకట్‌పల్లి, నవంబర్ 17 (క్రైమ్ మిర్రర్) : ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, ఇందులో భాగంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో కొత్తగా 4,092 మంది నిరుపేదలకు పింఛన్లు (పెన్షన్లు) మంజూరయ్యాయని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి వెల్లడించారు. లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమం నేడు మధ్యాహ్నం 3 గంటలకు అంజనేయ నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా జరగనుందని ఆయన మంగళవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అర్హులైన నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని శేరి సతీష్ రెడ్డి స్పష్టం చేశారు. కొత్తగా మంజూరైన 4,092 పింఛన్లలో... కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో 705 మంది, మూసాపేట సర్కిల్ పరిధిలో అత్యధికంగా 2,179 మంది, ఓల్డ్ బోయిన్‌పల్లి సర్కిల్‌లో 1,208 మంది చొప్పున అర్హులైన లబ్ధిదారుల ఎంపిక జరిగిందని ఆయన గణాంకాలను వివరించారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు తదితర వర్గాలకు ఈ పింఛన్ల ద్వారా ఆర్థిక తోడ్పాటు అందించి, వారి



రోజువారీ అవసరాలకు అండగా నిలవడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

హామీల అమలు.. అర్హులకు భరోసా

అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి త్వరలోనే కొత్త రేషన్ కార్డుల మంజూరుతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను క్షేత్రస్థాయిలో ప్రజలందరికీ చేరువ చేయడంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని శేరి సతీష్ రెడ్డి తెలిపారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ, అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించే దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో అడుగులు వేస్తోందని చెప్పారు. "పేదల సంక్షేమం... అర్హులకు భరోసా... ఇదే ప్రజా ప్రభుత్వ తొలి ప్రాధాన్యం" అని ఆయన ఉద్ఘాటించారు.

హాజరుకానున్న రాష్ట్ర మంత్రి, ముఖ్య నాయకులు

ఆంజనేయనగర్ కమ్యూనిటీ హాల్‌లో నేడు జరిగే ఈ ప్రతిష్ఠాత్మక పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని సతీష్ రెడ్డి తెలిపారు. వీరితో పాటు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్, కాంగ్రెస్ ఏ-బ్లాక్ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి, బీ-బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు సహా పలువురు పీసీసీ నాయకులు, నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నేతలు, మహిళా నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని శేరి సతీష్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులను ఆయన కోరారు.

సంక్షేమ హాస్టళ్లలో వెంటనే వేడి నీళ్ల సదుపాయం కల్పించాలి

సోలార్ వాటర్ హీటింగ్ ప్లాంట్లకు మరమ్మతులు చేయాలి

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయాలి: ఎస్ఎఫ్ఐ





పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 17: సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, కేజీబీవీలు, గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు తక్షణమే వేడి నీళ్ల సదుపాయం కల్పించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, కార్యదర్శి అర్జున్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు సోమవారం సంయుక్త ప్రకటన విడుదల చేశారు. పెరుగుతున్న చలి తీవ్రతతో హాస్టళ్లలో చల్లని నీటితో స్నానాలు చేయలేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టళ్లలో ఏర్పాటు చేసిన సోలార్ వాటర్ హీటింగ్ ప్లాంట్లు నామమాత్రంగా మారాయని, ప్రస్తుతం చాలా చోట్ల పనిచేయడం లేదని విమర్శించారు. ఈ సమస్యపై విద్యార్థులు పలుమార్లు హాస్టల్ వార్డెన్లు, సంబంధిత అధికారులకు విన్నవించినప్పటికీ స్పందన లేదని మండిపడ్డారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం, నిర్లక్ష్యం కారణంగానే విద్యార్థులకు ఈ ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు. జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, కేజీబీవీలలో నిరుపయోగంగా ఉన్న సోలార్ వాటర్ హీటింగ్ ప్లాంట్లకు వెంటనే మరమ్మతులు చేపట్టి వేడి నీళ్ల సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు దుప్పట్లు పంపిణీ చేయని హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన దుప్పట్లు తక్షణమే అందించాలని కోరారు. సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో హాస్టళ్లను సందర్శించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా విద్యార్థులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని ఎస్ఎఫ్ఐ నాయకులు హెచ్చరించారు.



సింగరేణి ప్రగతికి రవికుమార్ సేవలు

విశేషం: జీఎం రాధాకృష్ణ

పదవీ విరమణ చేయనున్న కార్పొరేట్ జీఎం (క్వాలిటీ)కు ఘన వీడ్కోలు

మందమర్రి నవంబర్17(క్రైమ్ మిర్రర్) : సింగరేణి కార్పొరేట్ జనరల్ మేనేజర్ (క్వాలిటీ) రవికుమార్ ఈ నెలలో పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో మంగళవారం మందమర్రి ఏరియాను సందర్శించారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అధ్యక్షతన స్థానిక జీఎం కార్యాలయంలో ఆయనను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ.. సింగరేణి అభివృద్ధిలో, ముఖ్యంగా రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి, నాణ్యత ప్రమాణాల పెంపులో రవికుమార్ చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. సుదీర్ఘకాలం నిబద్ధతతో, ఎలాంటి మచ్చ లేకుండా విధులు నిర్వహించి సంస్థ ప్రగతికి విశేషంగా తోడ్పడ్డారని కొనియాడారు. అనంతరం రవికుమార్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్‌వో టు జీఎం జి.ఎల్. ప్రసాద్, ఏజీఎం (ఎఫ్‌అండ్‌ఏ) ఆర్.వి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, కేకే ఏజెంట్ ఖాదిర్, శాంతిఖని ఏజెంట్ సంతోష్ కుమార్, డీజీఎం (ఐఈడీ) కిరణ్ కుమార్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మురళి, డీజీఎం (సివిల్) మదీనా భాష, డీజీఎం (సర్వే) భూక్య దేశాయ్, క్వాలిటీ అధికారి ప్రదీప్, ఏరియా సెక్యూరిటీ అధికారి వెంకటేశ్వర్ రెడ్డితో పాటు వివిధ గనులు, విభాగాల అధికారులు పాల్గొని రవికుమార్‌కు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

గోమాత సకల దేవతలకు నిలయం

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బిజెపి ఐటీ సెల్ కన్వీనర్ సర్వ పవన్





కూకట్ పల్లి, నవంబర్ 17 (క్రైమ్ మిర్రర్): కెపిహెచ్‌బి కాలనీలోని గోవర్ధనగిరి శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో గోపాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బిజెపి ఐటీ సెల్ కన్వీనర్ నర్వ పవన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోమాతను పూజిస్తే అందరి దేవతలను పూజించినట్లేనన్నారు. గోమాత సకల దేవతలకు నిలయమన్నారు. ఈ వేడుకల్లో ప్రాంత గోరక్ష ప్రముఖ్ రమేష్, విహెచ్‌పి ప్రాంత కార్యదర్శి ప్రొఫెసర్ లక్ష్మీ నారాయణ, వరలక్ష్మి తదితరులు పాల్గొని ఆలయ గోశాలలోని గోమాతలకు ఆహారం అందించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు, విశ్వ హిందూ పరిషత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయ నిర్మాణంతో నా జన్మ ధన్యమైంది

విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు


డా.కోడి శ్రీనివాసులు... ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు,చండూరు మున్సిపల్ చైర్మన్

నేడు మహా పడి పూజా కార్యక్రమం



చండూరు, క్రైమ్ మిర్రర్ః చండూరులో నిర్మించిన అయ్యప్ప ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండగగా జరిగింది. మహోత్సవంలో పాల్గొని విజయవంతం చేసిన భక్తులకు, ఆలయ నిర్మాణానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించిన దాతలందరికీ ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు, చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు పేరుపేరున మంగళవారం ఓప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ నిర్మాణంతో తన జన్మ ధన్యమైందని అన్నారు. 365 రోజులు ఆలయంలో నిత్యపూజలు,నైవేద్య సమర్పణలు ఉంటాయన్నారు. బుధవారం సాయంత్రం నూతనంగా ప్రతిష్ఠ గావించబడిన దేవాలయ పదునెట్టాంబడికి మహా పడి పూజా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమం అనంతరం భక్తులకు అల్పాహారం అందించబడునని తెలిపారు. అలాగే గోవిందు యాదగిరి గురుస్వామిచే భక్తి గీతాలు ఆలపించబడునని వెల్లడించారు. విరాళాలు ఇవ్వాలనుకుంటున్న దాతలు 9440481414 కు సంప్రదించాలని తెలిపారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి-లక్ష్మి దంపతులు హాజరైయ్యారు. ఆలయ ప్రధాన అర్చకులు చిరువెల్లి ప్రవీణ్ శర్మ, చిరువెల్లి హరికిషన్ శర్మ, చిరువెల్లి అజయ్ శర్మలచే ప్రతిష్ఠా మహోత్సవ పూజా కార్యక్రమాలు సాగుతున్నాయి.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

అర్హులందరికి చేయుతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



క్రైమ్ మిర్రర్,మంగపేట: గత ఏడెనిమిదేళ్లుగా కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు ప్రజా ప్రభుత్వం చేయూత పింఛన్లు మంజూరు చేసి ఆర్థిక భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) అన్నారు.మంగళవారం మండలంలో అర్హులైన 659 మంది లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్ మంజూరు పత్రాలను మంత్రి సీతక్క అందజేశారు.ముందుగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మరియు రాజుపేటలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆమె హాజరై లబ్ధిదారులకు అందజేశారు.అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ ఒంటరి మహిళలు, వితంతువులు ఎవరూ అధైర్యపడకూడదని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సమాజంలో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు చేయూత పింఛన్లు ఎంతో ఆసరాగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, డిఆర్డిఓ ములుగు, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఇస్సార్ ఖాన్, పీఏసీఎస్ చైర్మన్ తోట రమేష్, ఎంపీడీవో బద్రు నాయక్, తహసీల్దార్ తోట రమేష్, అధికారులు,స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పుట్టినరోజు సందర్భంగా యువ రైతు సేవా కార్యక్రమాలు

గ్రామ పంచాయతీ సిబ్బందికి నిత్యావసర సరుకుల పంపిణీ



నూతనకల్ (క్రైమ్ మిర్రర్): పుట్టినరోజు వేడుకలను ఆడంబరాలకు దూరంగా నిర్వహిస్తూ సేవా కార్యక్రమాలతో తన ఉదారతను చాటుకున్నారు మండల కేంద్రానికి చెందిన యువ రైతు ఇమ్మారెడ్డి రాజబహుదుర్ రెడ్డి. మంగళవారం తన పుట్టినరోజు సందర్భంగా గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణతో పాటు ప్రజలకు వివిధ సేవలు అందించడంలో నిరంతరం కృషి చేస్తున్న పంచాయతీ సిబ్బందిని గుర్తించి వారికి నిత్యావసర సరుకులు అందజేశారు.అలాగే గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు నేటి వసతి కోసం 6వేల రూపాయల మోటార్ బహుకరించారు.తన పుట్టిన రోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, ఉప సర్పంచ్ నాగం సరిత, సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు యువ రైతు రాజబహుదుర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ద్వారా సమాజం పట్ల తనకున్న బాధ్యతను చాటుకున్నారని స్థానికులు అభినందించారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 బుధవారం 18-11-2026

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు



నూతనకల్ క్రైమ్ మిర్రర్: మండల పరిధిలోని జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలయ్యాయి. నూతనకల్ ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం నూతనకల్ మండల పరిధిలోని దిర్శసపల్లి గ్రామానికి చెందిన సోమిరెడ్డి టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనం పై గ్రామ శివారులోని తన వ్యవసాయ భూమికి వెళు ్తండగా,365వ జాతీయ రహదారిపై మహబూబాబాద్ వైపు వెళ్తున్న TS-26-G-2626 నంబరు గల హ్యుందాయ్ క్రెటా కారు అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సోమిరెడ్డికి తీవ్ర రక్తగాయాలయ్యాయి. ఢీకొట్టిన కారు అదుపుతప్పి రోడ్డుపై పల్టీలు కొట్టగా కారు డ్రైవర్‌కు కూడా గాయాలయ్యాయి. క్షతగాత్రులను అంబులెన్స్ ద్వారా హాస్పటల్ కు పంపించారు. ఈ ఘటనపై ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టామని తెలిపారు.

రౌడీషీటర్‌కు ఆరు నెలల నగర బహిష్కరణ

బహిష్కరణ పత్రాలు అందజేసిన ఎస్సై శ్రీధర్



రామకృష్ణాపూర్ నవంబర్ 17(క్రైమ్ మిర్రర్) : ప్రజాశాంతి, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ వరుస నేరాలకు పాల్పడుతున్న బొల్లం అంజనేయులు అలియాస్ అంజిపై పోలీసులు నగర బహిష్కరణ చర్యలు చేపట్టారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా జారీ చేసిన నోటీసులను స్థానిక ఎస్సై శ్రీధర్ మంగళవారం అతనికి అందజేశారు. అంజనేయులుపై గతంలో హత్య, హత్యాయత్నం కేసులు నమోదయ్యాయి. అతనిపై రౌడీషీట్ తెరిచి నిఘా ఉంచినప్పటికీ ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా ఈ చర్యలు తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి నుంచి ఆరు నెలల పాటు బహిష్కరించేందుకు ప్రతిపాదిస్తూ నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

నార్సింగిలో దళితుల భూములకు రక్షణ కల్పిస్తాం

కబ్జాదారుల చెర నుంచి 30 కోళ్ల ఫారం భూములను కాపాడి లబ్ధిదారులకు న్యాయం చేస్తాం: ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ పద్మావతి



గండిపేట(క్రైమ్ మిర్రర్): దళిత కుటుంబాలకు కేటాయించిన భూములను కబ్జాదారుల నుంచి కాపాడి, అసలైన లబ్ధిదారులకు న్యాయం చేస్తామని ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ పద్మావతి హామీ ఇచ్చారు. నార్సింగి సర్కిల్ పరిధిలోని నార్సింగి గ్రామంలో సర్వే నంబర్ 298లో 30 మంది దళిత కుటుంబాలకు కేటాయించిన కోళ్ల ఫారం భూముల సమస్యపై ఆమె స్పందించారు. వివరాల్లోకి వెళితే.. నార్సింగి గ్రామానికి చెందిన 30 మంది దళిత లబ్ధిదారులకు గతంలో కోళ్ల ఫారాల నిర్వహణ కోసం కేటాయించిన భూములను కొంతమంది బడాబాబులు అక్రమంగా ఆక్రమించుకున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. తమకు కేటాయించిన భూములను కబ్జాదారుల నుంచి రక్షించి, తిరిగి తమకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని బాధితులు ఎస్సీ కార్పొరేషన్‌ను ఆశ్రయించారు. లబ్ధిదారుల విజ్ఞప్తిపై స్పందించిన ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ పద్మావతి భూముల సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపారు. భూములకు స్పష్టమైన సరిహద్దులు ఏర్పాటు చేయించి, భవిష్యత్తులో ఆక్రమణలకు తావులేకుండా రక్షణ కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా ఆయా కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు, కోళ్ల ఫారాల ద్వారా జీవనోపాధి పొందేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం పేద దళిత కుటుంబాల అభ్యున్నతి కోసం కేటాయించిన భూములు ఇతరుల చేతుల్లోకి వెళ్లకుండా కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు వారి హక్కులు దక్కేలా కృషి చేస్తామని, భూముల విషయంలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. తమ సమస్యను గుర్తించి భూములకు రక్షణ కల్పించడంతో పాటు జీవనోపాధికి సహాయం చేస్తామని హామీ ఇచ్చిన డైరెక్టర్ పద్మావతికి నార్సింగి గ్రామానికి చెందిన దళిత లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న తమ భూముల సమస్యకు పరిష్కారం లభిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పత్తి సుధాకర్, పత్తి విశాల్ తదితరులు పాల్గొన్నారు.

శంకర్ పల్లి మండలంలో చేయూత పింఛన్ల మంజూరు పత్రాలు, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

53 మంది లబ్ధిదారులకు రూ.15.72 లక్షల ఆర్థిక సాయం అందజేత -- ఇస్తే మమాకార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలే యాదయ్య





క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : శంకర్‌పల్లి పట్టణంలోని మనీ గార్డెన్‌లో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని, శంకర్‌పల్లి మండలం మరియు మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించి 53 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.15,72,500 విలువైన చెక్కులను ఎమ్మెల్యే కాలే యాదయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని, పేద మరియు అవసరంలో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శంకర్‌పల్లి పీఏసీఎస్ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లారం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేందుకు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అలాగే శంకర్‌పల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు, పర్వేద సర్పంచ్ సురేందర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందడం ఎంతో సంతోషకరమని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులందరూ సమిష్టిగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ శ్వేత పాండురంగారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గోవిందమ్మ, గోపాల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శంకర్ పల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లారం వెంకట్ రెడ్డి, మొకిల పీఏసీఎస్ చైర్మన్ గౌండ్ర సత్యం, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మడపతి చంద్రమౌళి, పిల్లిగుండ్ల సర్పంచ్ స్వాతి కాంత్ రెడ్డి, సంకేపల్లి గోపాల్, సంకేపల్లి సర్పంచ్ శ్రీనివాస్, అంతప్పగూడ సర్పంచ్ బీరయ్య, చందిప్ప సర్పంచ్ మల్లికార్జున, మొకిల సర్పంచ్ శేఖర్, గోపులారం సర్పంచ్ రవీందర్ రెడ్డి, కొత్తపల్లి సర్పంచ్ బలవంత్ రెడ్డి, శంకర్‌పల్లి ఎమ్మార్వో సురేందర్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తదితర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

రైతులు ఆరుతడి పంటల సాగుపై

దృష్టి సారించాలి

నల్లగొండ వ్యవసాయ శాఖ జేడీఏ వినోద్ కుమార్



మునుగోడు క్రైమ్ మిర్రర్ : రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఆరుతడి పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని నల్లగొండ వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ వినోద్ కుమార్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని పులిపలుపుల గ్రామంలోని రైతు వేదికలో సంహిత రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం అందించిన వేరుశనగ విత్తనాలను రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నీటి ఎద్దడిని తట్టుకుని, అధిక ఆదాయం ఇచ్చే ఆరుతడి పంటలైన వేరుశనగ వంటి నూనెగింజల సాగును పెంచడానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక రాయితీలను అందిస్తోందన్నారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని పంటల ఎంపిక చేసుకోవడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు మెరుగైన దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుత ఎల్ నినో ప్రభావిత పరిస్థితులకు అనుగుణంగా రైతులు తక్కువ నీటితో సాగు చేసుకునే పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు అందించే సలహాలు, సూచనలు పాటిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని తెలిపారు. రైతులు పంటల ఎంపిక, విత్తనాల వినియోగం, ఎరువుల యాజమాన్యం, చీడఎ ీడల నివారణ వంటి అంశాల్లో వ్యవసాయ అధికారుల సూచనలు తీసుకోవాలని పేర్కొన్నారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకునేందుకు ప్రతి రైతు కృషి చేయాలని జేడీఏ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ వేణుగోపాల్, చండూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ, ఏవో పద్మజ, సంహిత ఎఫ్పీఓ చైర్మన్ జాజుల స్వామి గౌడ్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీమనపల్లి సైదులు, వివిధ గ్రామాల సర్పంచులు కంభంపాటి జ్యోతి వెంకటేశ్వర్లు, నన్నూరి భూపతిరెడ్డి, అందుగుల నర్సమ్మ యాదయ్య, ఏఈవో నర్సింహ, సీఈఓ రాంబాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పంచారామాల యాత్రకు ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు

నల్లగొండ నుంచి ప్రత్యేక డీలక్స్ బస్సులు.. భక్తులకు అందుబాటులో టికెట్ల బుకింగ్



మునుగోడు క్రైమ్ మిర్రర్ : కార్తీక మాసంలో పంచారామ క్షేత్రాలను దర్శించుకోవాలనుకునే భక్తుల కోసం టీజీఎస్ఆర్టీసీ నల్లగొండ డిపో ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చింది. భక్తుల సౌకర్యార్థం ఐదు పుణ్యక్షేత్రాల దర్శనం కల్పించేలా ప్రత్యేక డీలక్స్ బస్సులను నడపనున్నట్లు డిపో మేనేజర్ మేరీ లావణ్య వెల్లడించారు. ఈ యాత్రలో ఆంధ్రప్రదేశ్‌లోని అమరారామం (అమరావతి), సోమారామం (భీమవరం), క్షీరారామం (పాలకొల్లు), ద్రాక్షారామం, కుమారారామం (సామర్లకోట) క్షేత్రాలను దర్శించుకునే అవకాశం కల్పించనున్నారు.ప్రతి ఆదివారం రాత్రి 7 గంటలకు నల్లగొండ బస్టాండ్ నుంచి బస్సులు బయలుదేరి సోమవారం రోజంతా క్షేత్రాల దర్శనం అనంతరం మంగళవారం తెల్లవారుజామున తిరిగి నల్లగొండకు చేరుకుంటాయి.ఈ యాత్ర నవంబర్ 15, 22, 29 తేదీలతో పాటు డిసెంబర్ 6వ తేదీన నిర్వహించనున్నారు. పెద్దలకు రూ.2,000, పిల్లలకు రూ.1,300 టికెట్ ధరగా నిర్ణయించారు.

అరుణాచలానికి మరో ప్రత్యేక యాత్ర: కార్తీక పౌర్ణమి సందర్భంగా నవంబర్ 22వ తేదీ ఆదివారం రాత్రి 8 గంటలకు అరుణాచలానికి ప్రత్యేక బస్సు నడపనున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. 40 మంది ప్రయాణికులు ఉంటే వారి కాలనీ నుంచే బస్సు బయలుదేరేలా ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. తగిన సంఖ్యలో ప్రయాణికులు ఉంటే ఇతర పుణ్యక్షేత్రాలకు కూడా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తామని వివరించారు. అయ్యప్ప భక్తుల కోసం శబరిమల యాత్రకు సైతం ప్రత్యేక బస్సులు నడిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. యాత్రలకు సంబంధించిన వివరాలు, టికెట్ల బుకింగ్ కోసం 90634 05696, 99598 44918 నంబర్లలో సంప్రదించాలని డిపో మేనేజర్ మేరీ లావణ్య కోరారు.



భీమారంలో జ్యూట్ బ్యాగుల శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన మంత్రి వివేక్

మహిళలు తయారు చేసిన బ్యాగులను పరిశీలించి, సర్పంచ్ ని అభినందించిన మంత్రి

భీమారం నవంబర్ 17 (క్రైమ్ మిర్రర్) : మహిళలకు స్వయం ఉపాధి కల్పించడంతో పాటు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు జ్యూట్ బ్యాగుల తయారీ దోహదపడుతుందని రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. మంగళవారం భీమారం గ్రామపంచాయతీలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఆర్ఎస్ఈటీఐ) నిర్వహిస్తున్న 14 రోజుల ఉచిత జ్యూట్ బ్యాగుల తయారీ శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. ఎనిమిది రోజులుగా శిక్షణ పొందుతున్న మహిళలు తయారు చేసిన వివిధ నమూనాల బ్యాగులను పరిశీలించారు. జ్యూట్ బ్యాగుల ఉత్పత్తిని పెంచడం ద్వారా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడంతో పాటు మహిళలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. భీమారంలో శిక్షణ కేంద్రం ఏర్పాటుకు కృషి చేసి మహిళలను ప్రోత్సహించిన సర్పంచ్ ఉస్కామల్ల విజయలక్ష్మి, పున్నం చందులను అభినందించారు. ఉచిత భోజన సదుపాయంతో శిక్షణ అందిస్తున్న యూనియన్ బ్యాంక్ ప్రతినిధులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డీఎం తిరుపతి, ఆర్ఎస్ఈటీఐ డైరెక్టర్ ఆశిష్ వాగ్రే, రమాదేవి, ఉపసర్పంచ్ సత్తమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోడేటి రవి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రకాష్, నాయకులు రాజ్‌నాయక్, వార్డు సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

తెలంగాణ రక్షణ సేనలోకి బీఆర్ఎస్ నేతలు

రాజేంద్రనగర్‌లో బలోపేతం దిశగా టీఆర్ఎస్ పార్టీ..

బండ్లగూడ జాగీర్, హైదర్‌షాకోట్ నుంచి చేరికలు




గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తూ, పార్టీ సిద్ధాంతాలను ప్రతి గడపకు చేరుస్తామని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నీరుడు సర్వేష్ ముదిరాజ్ పేర్కొన్నారు. పార్టీ నాయకులు సర్వేష్ ముదిరాజ్, కార్తీక్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు తెలంగాణ రక్షణ సేనలో చేరారు. బండ్లగూడ జాగీర్ 121వ డివిజన్‌కు చెందిన మంచు నవీన్, హైదర్‌షాకోట్ గ్రామం 123వ డివిజన్‌కు చెందిన సంతోష్ రాథోడ్ బీఆర్ఎస్ పార్టీని వీడి తెలంగాణ రక్షణ సేనలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ నాయకులు స్వాగతం పలికి, పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం, రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణే లక్ష్యంగా తెలంగాణ రక్షణ సేన పనిచేస్తుందని తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో పార్టీని విస్తరించి, ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా, పార్టీ ఆశయాలు, నినాదాలను ప్రతి గడపకు చేరవేస్తామని, రాబోయే రోజుల్లో మరింత మంది యువకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పార్టీలో చేరేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తామని వెల్లడించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేన విస్తరణకు కృషి చేస్తామని నాయకులు పునరుద్ఘాటించారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 18-11-2026
7

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఓటీపీలు, అనుమానాస్పద లింకులు, నకిలీ ఎపీకే ఫైల్స్‌తో జాగ్రత్త

అంబేద్కర్ భవన్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం



గండిపేట(క్రైమ్ మిర్రర్): ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉంటూ సైబర్ మోసాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని పోలీస్ అధికారులు సూచించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా రాజేంద్రనగర్‌లోని అంబేద్కర్ నగర్ అంబేద్కర్ భవన్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) టీ. శ్రీనివాస్, సబ్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రజలకు సైబర్ నేరాల తీరుతెన్నులు, వాటి నుంచి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త మార్గాల్లో ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌కు స్పందించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. ముఖ్యంగా నకిలీ ఎపీకే ఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేయడం వల్ల వ్యక్తిగత సమాచారం, బ్యాంకు ఖాతాల వివరాలు సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఆన్‌లైన్ బ్యాంకింగ్ లావాదేవీలు నిర్వహించే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్, ఓటీపీలను ఇతరులతో పంచుకోవద్దని స్పష్టం చేశారు. బ్యాంకు అధికారులు లేదా ప్రభుత్వ ప్రతినిధులమంటూ ఫోన్ చేసే గుర్తుతెలియని వ్యక్తుల మాటలు నమ్మి డబ్బులు బదిలీ చేయవద్దని సూచించారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయినట్లు గుర్తించిన వెంటనే ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. అలాగే www.cybercrime.gov.in వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని వివరించారు. ఎంత త్వరగా ఫిర్యాదు చేస్తే అంత త్వరగా సంబంధిత చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అసోసియేషన్ ఆఫ్ షెడ్యూల్డ్ కాస్ట్స్ వెల్ఫేర్ సొసైటీ అండ్ డెవలప్‌మెంట్ కమిటీ, రాజేంద్రనగర్ సభ్యులు పాల్గొన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు పచ్చ శ్రీనివాసులు, సామాజిక కార్యకర్త డి. ఉమారెడ్డి, కన్వీనర్ పతియారా రాజు, ఉపాధ్యక్షులు ఎస్. పెంటయ్య, జి. బాబు రావు, సి. యాదయ్య, గోలా నారాయణ, జంగయ్యతో పాటు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని పోలీస్ శాఖ నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమాన్ని అసోసియేషన్ సభ్యులు అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని ప్రాంతాల్లో నిర్వహించడం ద్వారా సైబర్ నేరాలపై ప్రజల్లో చైతన్యం పెంపొందించాలని కోరారు. డిజిటల్ లావాదేవీలు చేసే ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాల నివారణలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



ఘనంగా సత్యసాయి పాదుపు సంఘం అధ్యక్షులు పగిడిమర్రి సూర్యనారాయణకు జన్మదిన వేడుకలు

శాలువాతో సత్కరించి, ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపిన పాలకవర్గ సభ్యులు

గండిపేట్, (క్రైమ్ మిర్రర్): కాటేదాన్ డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ కాలనీ సత్యసాయి పొదుపు సంఘం అధ్యక్షులు పగిడిమర్రి సూర్యనారాయణ జన్మదిన వేడుకలు మంగళవారం అత్యంత ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని సంఘ పాలకవర్గ సభ్యులంతా ఒక్కటై అధ్యక్షులు సూర్యనారాయణను శాలువాతో ఘనంగా సత్కరించి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సంఘం బలోపేతానికి, సభ్యుల ఆర్థిక అభ్యున్నతికి ఆయన అందిస్తున్న నిస్వార్థ సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. భవిష్యత్తులో ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని, కాలనీ అభివృద్ధికి మరిన్ని సేవలు అందించాలని సభ్యులు ఆకాంక్షించారు. ఈ ఆత్మీయ వేడుకలో సంఘం ఉపాధ్యక్షులు మునిగపాటి విష్ణు, ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్ కుమార్, సలహాదారులు వీడెం రమేష్, కోశాధికారి కోట పవన్ కుమార్, సహాయ కార్యదర్శి శిరం దాస్ నరేందర్, కర్నాటి శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు కైరంకొండ శంకర్, గంజి ధనంజయ, బోనకుర్తి రాము, బాత్కు విజయ్ తదితరులు పాల్గొని సందడి చేశారు.


మత్తు పదార్థాల రహిత సమాజం మనందరి బాధ్యత

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి..

నషా ముక్త్ భారత్ అభియాన్‌లో ఎంపీ డా. కె. లక్ష్మణ్

గీతాంజలి జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి అవగాహన కార్యక్రమం





గండిపేట(క్రైమ్ మిర్రర్): మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్ పిలుపునిచ్చారు. యువత మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవితాన్ని అలవర్చుకోవాలని సూచించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్, రాజేంద్రనగర్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ డివిజన్ సీనియర్ నాయకులతో కలిసి గీతాంజలి జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, యువత భవిష్యత్తుపై వాటి ప్రభావం, కుటుంబాలు ఎదుర్కొనే సమస్యలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా విద్యార్థి దశలోనే చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, చదువు, క్రీడలు, సామాజిక సేవ వంటి సానుకూల కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తి ఆరోగ్యానికే కాకుండా కుటుంబానికి, సమాజానికి కూడా తీవ్ర నష్టం కలిగిస్తుందని, యువతలో చైతన్యం తీసుకురావడం ద్వారా మత్తు పదార్థాల నిర్మూలన సాధ్యమవుతుందని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. మత్తు పదార్థాల రహిత భారతదేశ నిర్మాణం కోసం విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు.

రోడ్లు, డ్రైనేజీ దుస్థితి.. వీధికుక్కల బెడదతో ప్రజల బెంబేలు

కాలనీలో పర్యటించి సమస్యలను పరిశీలించిన చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి



గండిపేట(క్రైమ్ మిర్రర్): అత్తాపూర్ డివిజన్ పరిధిలోని తేజస్వి నగర్ కాలనీలో మౌలిక సదుపాయాల సమస్యలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. అధ్వానంగా మారిన రోడ్లు, డ్రైనేజీ సమస్యలు, పేరుకుపోతున్న పారిశుద్ధ్య సమస్యలు, విపరీతంగా పెరిగిన వీధికుక్కల బెడదతో కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు. తమ సమస్యలను పరిష్కరించాలంటూ స్థానికులు పలుమార్లు విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ ఇబ్బందులు కొనసాగుతుండటంతో కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీ ప్రజల ఆహ్వానం మేరకు చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి తేజస్వి నగర్‌లో పర్యటించి స్థానిక సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కాలనీలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారిందని, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు వివరించారు. పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేకపోవడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని, దుర్వాసనతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. మరోవైపు కాలనీలో వీధికుక్కల సంఖ్య విపరీతంగా పెరిగిపోవడంతో చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు రోడ్లపైకి రావాలంటేనే భయపడుతున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. కుక్కల బెడదను నియంత్రించేందుకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నారగూడెం మల్లారెడ్డి మాట్లాడుతూ తేజస్వి నగర్ కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్య సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని, వీధికుక్కల బెడద నివారణకు కూడా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాలను మెరుగుపరచాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. కాలనీల్లో మౌలిక వసతుల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా వెంటనే స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో బీజేపీ నాయకులు సాబాధ విజయ్ కుమార్, డాక్టర్ రమేష్, సుభాష్, రామ్మూర్తి, శ్రీనివాస్, హన్మంత్ రెడ్డి, గొరిగే రాజు, పుప్పాల రాములు, ఎస్. నరేష్, రాజు చారి, ఆనంద్, రాజు మేస్త్రి, రంజిత్ సింగ్, శివ తదితరులతో పాటు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను వివరించారు



పట్టణ ట్రాఫిక్ నియంత్రణపై అఖిలపక్ష సమావేశం

ట్రాఫిక్ నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం అవసరం

పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి

అఖిలపక్ష సమావేశం ప్రజా సంఘాల నాయకులు, అధికారులు విజ్ఞప్తి

క్రైమ్ మిర్రర్,నేరేడుచర్ల : నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడానికి మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపాలిటీ చైర్మన్ కొణతం వెంకట రెడ్డి అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వైస్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, వ్యాపార సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు కమిషనర్ చెన్నబోయిన నాగరాజు, నేరేడుచర్ల ఎస్సై సిహెచ్.గోపాల్ రెడ్డి, తహశీల్దార్ సురిగి సైదులు, హైవే ఎఈ పాల్గొని మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన రహదారులు, కూడళ్లు, మార్కెట్ ప్రాంతాల్లో నెలకొన్న ట్రాఫిక్ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి పలు సూచనలు చేశారు. ప్రధాన రహదారులపై వాహనాల పార్కింగ్ క్రమబద్ధీకరణ, రహదారులపై ఆక్రమణల తొలగింపు, పాదచారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.పట్టణ అభివృద్ధి, ప్రజల సౌకర్యం, రహదారి భద్రత దృష్ట్యా అన్ని రాజకీయ పార్టీలు, వ్యాపారులు, ప్రజలు సమన్వయంతో సహకరించాలని కోరారు.ట్రాఫిక్ నియంత్రణ అనేది కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

శంషాబాద్‌లో భారీ కల్తీ మద్యం దందా గుట్టురట్టు

ప్రీమియం బ్రాండ్ల పేరుతో చీప్ లిక్కర్ విక్రయాలు..

- ఇద్దరు నిందితుల అరెస్ట్



గండిపేట(క్రైమ్ మిర్రర్): ప్రీమియం మద్యం బ్రాండ్ల ముసుగులో చీప్ లిక్కర్‌ను అధిక ధరలకు విక్రయిస్తూ సాగిస్తున్న కల్తీ మద్యం దందాను ఎక్సైజ్ డీటీఎఫ్ అధికారులు ఛేదించారు. ప్రముఖ బ్రాండ్లైన జానీ వాకర్, డ్యూవర్స్, 100 పైపర్స్ పేరుతో వినియోగదారులను మోసం చేస్తున్న ఇద్దరు నిందితులను అధికారులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మాజీ డిస్టిలరీ కార్మికుడు వంగలి అశోక్ (43), స్క్రాప్ వ్యాపారి మహమ్మద్ యాకూబ్ పాషా (29) కలిసి ఈ అక్రమ వ్యాపారానికి పాల్పడుతున్నట్లు గుర్తించారు. తక్కువ ధరకు లభించే డౌన్‌టౌన్ మద్యాన్ని కొనుగోలు చేసి, ప్రముఖ ప్రీమియం బ్రాండ్లకు చెందిన ఖాళీ మద్యం బాటిళ్లలో నింపి అసలైన బ్రాండ్లుగా నమ్మిస్తూ విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అశోక్ నివాసంపై డీటీఎఫ్ అధికారులు దాడులు నిర్వహించగా, కల్తీ మద్యంతో నింపిన 10 బాటిళ్లతో పాటు 30కి పైగా ఖాళీ ప్రీమియం బ్రాండ్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. సుమారు రూ.560 విలువ చేసే డౌన్‌టౌన్ మద్యాన్ని ఖరీదైన బ్రాండ్ల బాటిళ్లలో నింపి, స్థానికంగా దాదాపు 10 మందికి విక్రయించినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైనట్లు సమాచారం. తక్కువ ధరకు లభించే మద్యాన్ని ప్రముఖ బ్రాండ్ల పేరుతో అధిక ధరలకు విక్రయిస్తూ వినియోగదారులను మోసగించిన ఈ వ్యవహారంలో మరెవరైనా భాగస్వాములుగా ఉన్నారా అనే కోణంలో అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇప్పటికే మద్యం కొనుగోలు చేసినట్లు గుర్తించిన వ్యక్తుల వివరాలను సేకరిస్తూ, వారిపైనా ఎక్సైజ్ అధికారులు విచారణ చేపట్టారు. ఈ అక్రమ మద్యం వ్యాపారాన్ని గుర్తించి ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన సీఐ నరేందర్ నేతృత్వంలోని డీటీఎఫ్ బృందాన్ని గ్రేటర్ హైదరాబాద్ ఎక్సైజ్ అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. నకిలీ బ్రాండ్ల పేరుతో మద్యం విక్రయిస్తూ ప్రజలను మోసగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

కార్యకర్తలంతా సమష్టిగా కృషి చేయాలి..

ఓటర్ల నమోదు, ప్రచారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేసిన కోలన్ సుభాష్ రెడ్డి



గండిపేట(క్రైమ్ మిర్రర్): రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని రాజేంద్రనగర్, హైదర్‌గూడ డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ కోలన్ సుభాష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని ఆయన దిశానిర్దేశం చేశారు. మాజీ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ పి. కార్తీక్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం హైదర్‌గూడలోని పార్టీ కార్యాలయంలో కోలన్ సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ఓటర్ల నమోదు ప్రక్రియ, ఎన్నికల ప్రచారం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కోలన్ సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించాలంటే ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. కింది స్థాయి నాయకులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ పట్టభద్రుల ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా కృషి చేయాలని కోరారు. అలాగే పార్టీ విధానాలు, గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై విమర్శలు గుప్పిస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రజల్లో ప్రభుత్వంపై అసంతృప్తి పెరుగుతోందని, ఈ పరిస్థితులను పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ కోసం సైనికుడిలా పనిచేయాలని, నాయకుల మధ్య సమన్వయం, క్రమశిక్షణ, ఐక్యత ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మరో ఏడాది ఓపికతో పనిచేస్తే కార్యకర్తల కష్టాలు తీరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్, కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్, పార్టీ సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి, మాజీ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్, హైదర్‌గూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు నరేందర్ రావు, డి. రమేష్ ముదిరాజ్, సదాల వెంకట్ రెడ్డి, జాలిగం చిత్తారి, జీవన్ దాస్, ఎడ్లకాడి సూర్యం, కోరని మహాత్మా, నవీన్, డేవిడ్ దాస్, ఉమారెడ్డి, శ్రీనివాస్, మజ్జిగ నరేష్ యాదవ్, ఆనంద్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కుమ్మరి ఎర్రకుంట పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

మురుగునీటి దారి మళ్లింపుతో కుమ్మరి మట్టికి రక్షణ!

కుంటలో కుమ్మరి మట్టి సురక్షిత ప్రాంతాలకు తరలింపు ప్రయత్నం

ఎర్రకుంటను పరిశీలించిన కౌన్సిలర్లు, కుమ్మరి సంఘం నాయకులు

వనపర్తి నవంబర్ 17 క్రైం మిర్రర్ : వనపర్తి ప్రాంతంలో ఉన్న ఎర్రకుంట పర్యావరణ పరిరక్షణ, సంప్రదాయ కుమ్మరి వృత్తిదారుల సంక్షేమం దిశగా కీలక అడుగు పడింది. ఇందులో భాగంగా వనపర్తి పట్టణ పరిధిలోని బాల నగర్ వద్ద ఉన్న ఎర్రకుంట పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో గౌరవ ఎమ్మెల్యే. మేఘా రెడ్డి గారి ఆదేశాలనుసారం స్థానిక కౌన్సిలర్. వెంకటేష్, 13వ వార్డు కౌన్సిలర్ పరుశురాం, ఓబీసీ మోర్చా నాయకులు మన్నెం కొండన్న ,కుమ్మరి సంఘం పట్టణ అధ్యక్షులు వెంకటేష్ తదితరులు నేరుగా కుంటను పరిశీలించి, అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో సమీక్షించారు. గాంధీనగర్ ఎస్సి కాలనీ నుంచి కుమ్మరి ఎర్రకుంటలోకి నేరుగా వచ్చి చేరుతున్న మురుగునీటిని శాశ్వత ప్రాతిపదికన ప్రత్యామ్నాయ దారి మళ్లింపు ఏర్పాట్లు చేస్తున్నారు. కుంటలో లభ్యమయ్యే కుమ్మరి మట్టిని గుర్తించి మట్టిని సురక్షిత ప్రాంతానికి తరలించేందుకు తగిన చర్యలు చేపడుతున్నారు. దీనివల్ల కుంటల్లోకి మురుగునీరు చేరకుండా నివారించడం ద్వారా చుట్టుపక్కల ప్రాంతాల్లో భూగర్భ జలాలు కలుషితం కాకుండా సురక్షితంగా ఉండటంతో పాటు.. కుమ్మరులకు నాణ్యమైన మట్టి లభ్యమయ్యే అవకాశం ఉంటుందని నాయకులు పేర్కొన్నారు. వారి వెంట యువజన కాంగ్రెస్ నాయకులు నరసింహ, కొండన్న తిరుపతయ్యలు పాల్గొన్నారు. బి

మణికొండకు నార్సింగి సర్కిల్ కార్యాలయం తరలింపుపై కాంగ్రెస్ నాయకుల హర్షం



గండిపేట, (క్రైమ్ మిర్రర్): నార్సింగి సర్కిల్ కార్యాలయాన్ని మణికొండకు తరలించడం పట్ల మణికొండ (డివిజన్ 127), నెక్నాంపూర్ (డివిజన్ 128) కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రెండు డివిజన్ల సమగ్ర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా మంగళవారం కాంగ్రెస్ నాయకులు నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పలు అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించారు. గతంలో మణికొండ మున్సిపాలిటీ హయాంలో ప్రజాధనంతో నిర్మించిన విశాలమైన భవనం నేడు సర్కిల్ కార్యాలయంగా ఉపయోగంలోకి రావడం పట్ల నాయకులు సంతృప్తి వ్యక్తం చేస్తూ, దీనివల్ల పరిసర ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువవుతాయని పేర్కొన్నారు. ఈ నిర్ణయం కార్యరూపం దాల్చేందుకు కృషి చేసిన ప్రభుత్వ పెద్దలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రెండు డివిజన్లలో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ పనులు, మరమ్మతులు, రోడ్ల నిర్మాణం, ప్యాచ్‌వర్క్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, పెరుగుతున్న జనాభా మరియు వాహనాల రద్దీకి అనుగుణంగా ప్రతిపాదిత లింక్ రోడ్ల నిర్మాణంతో పాటు కాలనీల మధ్య రహదారి అనుసంధానంపై ప్రత్యేక దృష్టి సారించాలని డిప్యూటీ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. నాయకులు ప్రస్తావించిన అంశాలపై సానుకూలంగా స్పందించిన డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి, పెండింగ్ పనుల పురోగతిపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నెక్నాంపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు జితేందర్ మెరుగు, జిల్లా ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్, మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, పురుషోత్తం, ముత్యాలు, తాజ్ భాయ్, మహిళా నాయకురాలు సావిత్రి, బ్లాక్ అధ్యక్షురాలు ఇందిర, నెక్నాంపూర్ యువజన అధ్యక్షుడు కస్తూరి శ్రవణ్, మణికొండ డివిజన్ అధ్యక్షుడు మహేందర్, గండిపేట మండల యువజన కార్యదర్శి అఖిల్, శరత్, షానవాజ్, మైనారిటీ అధ్యక్షుడు షేక్ హాజీ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎండీఏ భూముల ఈ-వేలానికి భారీ స్పందన

హుడా హైట్స్, నియోపోలిస్, మూసాపేట్ భూములపై బిడ్డర్ల ఆసక్తి

టి-హబ్‌లో విజయవంతంగా ముగిసిన ప్రీ-బిడ్ సమావేశం.... నవంబర్ 25, 27 తేదీల్లో ఈ-వేలం





హైదరాబాద్(క్రైమ్ మిర్రర్): హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) ఆధ్వర్యంలో హుడా హైట్స్, నియోపోలిస్, మూసాపేట్ ప్రాంతాల్లోని విలువైన భూముల విక్రయానికి నిర్వహించనున్న ఈ-వేలానికి సంబంధించి ప్రీ-బిడ్ సమావేశం మంగళవారం హైదరాబాద్‌లోని రాయదుర్గ్ టి-హబ్‌లో విజయవంతంగా నిర్వహించారు. ఈ సమావేశానికి పలువురు ఆసక్తిగల బిడ్డర్లు హాజరై భూముల వివరాలు, వేలం ప్రక్రియపై ఆసక్తి కనబరిచారు. ఈ సమావేశంలో హెచ్ఎండీఏ అధికారులు, ఎంఎస్‌టీసీ ప్రతినిధులు, కేపీఎంజీ ట్రాన్సాక్షన్ అడ్వైజర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లోని భూముల ప్రత్యేకతలు, వ్యూహాత్మక ప్రదేశాలు, రవాణా సౌకర్యాలు, పరిసర ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, భవిష్యత్తులో అభివృద్ధి చెందనున్న ప్రాజెక్టుల గురించి కేపీఎంజీ ప్రతినిధులు బిడ్డర్లకు వివరించారు. ఎంఎస్‌టీసీ అధికారులు ఈ-వేలంలో పాల్గొనేందుకు అవసరమైన రిజిస్ట్రేషన్ విధానం, ఆన్‌లైన్ బిడ్డింగ్ ప్రక్రియ, నిబంధనలు, ఇతర సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించారు. ప్రీ-బిడ్ సమావేశంలో పాల్గొన్న బిడ్డర్లు ఆయా భూముల విస్తీర్ణం, స్థలాల వివరాలు, మౌలిక సదుపాయాలు, ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ చెల్లింపు, అభివృద్ధి నిబంధనలు, వేలంలో పాల్గొనే విధివిధానాలపై పలు ప్రశ్నలు అడిగారు. వారి సందేహాలను హెచ్ఎండీఏ అధికారులు నివృత్తి చేస్తూ అవసరమైన సమాచారాన్ని అందించారు. హెచ్ఎండీఏ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మూడు ప్రాంతాల్లో భూముల ఈ-వేలం నిర్వహించనున్నారు. హుడా హైట్స్ నవంబర్ 25, 2026న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ-వేలం నిర్వహించనున్నారు. మొత్తం 8 ప్లాట్లను వేలం వేయనున్నారు. నియోపోలిస్ నవంబర్ 27, 2026న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు 4.59 ఎకరాల భూమికి ఈ-వేలం నిర్వహించనున్నారు. మూసాపేట్ నవంబర్ 27, 2026న మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 3.15 ఎకరాల భూమికి ఈ-వేలం జరగనుంది. ఈ-వేలంలో పాల్గొనాలనుకునే ఆసక్తిగల బిడ్డర్లు రిజిస్ట్రేషన్, భూముల వివరాలు, వేలం నిబంధనలు తదితర సమాచారాన్ని హెచ్ఎండీఏ అధికారిక వెబ్‌సైట్ ఞఞఞ.హ్ణఎఞ.ణ్రశీఙ.ఱఅ ద్వారా తెలుసుకోవచ్చు. అదనపు సమాచారం, సందేహాల నివృత్తి కోసం హెచ్ఎండీఏ హెల్ప్‌లైన్ నంబర్ 7416835522ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

పథకంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి

ఈ నెల 19వ తేదీ నుంచి జిల్లావ్యాప్తంగా ప్రత్యేక శిబిరాల ద్వారా పథకం అమలు చేయాలి

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి నవంబర్ 17 క్రైమ్ మిర్రర్ : ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో భాగంగా వనపర్తి జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల పరిధిలో ఈ నెల 19వ తేదీ నుంచి నిర్వహించనున్న ప్రత్యేక శిబిరాలకు అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్‌తో కలిసి మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులతో వెబ్ ఎక్స్ ద్వారా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని జిల్లాలో అర్హులైన ప్రతి కుటుంబానికి చేరువ చేయాలన్నారు. ఈ నెల 19వ తేదీ నుంచి జిల్లావ్యాప్తంగా ప్రత్యేక శిబిరాలు ప్రారంభం కానున్నందున అధికారులు ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని సూచించారు. పథకం ఉద్దేశం, ప్రయోజనాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు గ్రామాలు, పట్టణాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. గ్రామాల్లో, పట్టణాల్లో బుధవారం టామ్ టామ్ వేయించాలన్నారు.

రేషన్ కార్డు లబ్ధిదారులను గుర్తించి, ప్రతి ఒక్కరి చేత బీమా పథకానికి సంబంధించిన దరఖాస్తులు పూర్తి చేయించేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. పథకం అమలులో భాగంగా ఈ నెల 18వ తేదీన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులు, రేషన్ డీలర్లు తదితరులతో మండల స్థాయిలో సమన్వయ సమావేశాలు నిర్వహించి, శిబిరాల నిర్వహణపై తగిన సూచనలు చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయాలని, ఇందుకోసం అనువైన ప్రదేశాలను గుర్తించి కంప్యూటర్, టెంట్లు, టేబుళ్లు, కుర్చీలు, ఫ్లెక్సీలు తదితర అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో ప్రతి వార్డుకు ఒకచోట ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసేలా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కువ కుటుంబాలు ఉన్న గ్రామాల్లో క్యాంపు లో ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. దరఖాస్తుల పంపిణీ, పూరించడం, ఇతర విధుల నిర్వహ ణలో వాలంటీర్ల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, వార్డు అధికారులు, రేషన్ షాపు డీలర్లు పరస్పర సమన్వ యంతో పనిచేస్తూ శిబిరాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బ ందులు కలగకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.

కుటుంబ యజమాని పేరిట బీమా దరఖాస్తు

కుటుంబాన్ని పోషించే యజమాని పేరిట బీమా దరఖాస్తు చేసుకోవాలని, 18 నుంచి 59 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారు ఈ పథకానికి అర్హులని కలెక్టర్ తెలిపారు. కుటుంబానికి సంపాదించే వ్యక్తి అనుకోకుండా మరణించిన సందర్భంలో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా ప్రభుత్వం బీమా కంపెనీల సహకారంతో రూ. 5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పిస్తుందని పేర్కొన్నారు. దరఖాస్తుదారులు తమ కుటుంబ సభ్యుల్లో ఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా సూచించేందుకు అవకాశం ఉన్నందున దరఖాస్తుల పూరణ సమయంలో ఈ వివరాలను సక్రమంగా నమోదు చేయించాలని తెలిపారు. రేషన్ కార్డుల ఆధారంగా లబ్ధిదారుల వివరాలతో ముందస్తుగా నింపిన దరఖాస్తులను రేషన్ షాపుల వారీగా సిద్ధం చేసి సంబంధిత అధికారులకు అందజేయాలని కలెక్టర్ సూచించారు. రేషన్ కార్డులు లేని కుటుంబాలకు ఆధార్ ఆధారిత ధ్రువీకరణ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని, అటువంటి వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకురావాలని తెలిపారు. లబ్ధిదారుల పూర్తి వివరాలు, సంతకాలతో కూడిన దరఖాస్తులను జాగ్రత్తగా భద్రపరచాలని, వాటిని పోగొట్టడం లేదా నిర్లక్ష్యంగా ఎక్కడపడితే అక్కడ పడేయడం వంటి చర్యలకు పాల్పడితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పూరించిన దరఖాస్తులను రోజువారీగా సేకరించి, ఆన్లైన్ ఎంట్రీ చేసి భద్రపరచాలని ఆదేశించారు. దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక యాప్, ఆన్‌లైన్ నమోదు సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాల్లోని ఆపరేటర్లకు ఆన్‌లైన్ నమోదు విధానంపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. కంప్యూటర్, ప్రింటర్ సదుపాయాలు అందుబాటులో ఉంచి శిబిరాల్లో దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు, లబ్ధిదారుల సంతకాల ప్రక్రియను అక్కడికక్కడే పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి రోజు 50కుటుంబాలను తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు.

రోజువారీ పురోగతిపై పర్యవేక్షణ

ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలోని శిబిరాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, రోజువారీ పురోగతి నివేదికలను జిల్లా యంత్రాంగానికి సమర్పించాలని తెలిపారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్, పౌరసరఫరాల శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ఈ నెల 19వ తేదీ నాటికి జిల్లాలోని అన్ని శిబిరాలు పూర్తి స్థాయిలో ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఈ సమావేశంలో డీ ఆర్ ఓ రామ్ రెడ్డి, డీ ఆర్ డీ ఓ ఉమాదేవి, సీపీవో హరికృష్ణ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు.. పేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి వివేక్

క్యాతనపల్లి, మందమర్రి 1,040 మందికి కొత్త చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ

మందమర్రి, నవంబర్ 17 (క్రైమ్ మిర్రర్): అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించి, పేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వెంకటస్వామి అన్నారు. మంగళవారం క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్‌వీఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మండల తహసీల్దార్ సతీష్, క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సంధ్యారాణి, డీసీసీ ప్రతినిధి రఘునాథ్ తదితరులతో కలిసి క్యాతన్‌పల్లి, మందమర్రి ప్రాంతాలకు చెందిన నూతన చేయూత పింఛన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత, చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. గతంలో పింఛన్ల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూసిన అర్హులకు కొత్తగా పింఛన్లు మంజూరు చేయడం సంతోషకరమని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4 లక్షల మందికి కొత్తగా పింఛన్ కార్డులు అందిస్తున్నట్లు చెప్పారు.





జిల్లాలో 10,529 కొత్త పింఛన్లు

మంచిర్యాల జిల్లాలో నవంబర్ నెలకు సంబంధించి మొత్తం 10,529 కొత్త చేయూత పింఛన్లు మంజూరయ్యాయని మంత్రి తెలిపారు. వీటి ద్వారా నెలకు రూ.2,53,42,464 లబ్ధిదారులకు అందనున్నాయని చెప్పారు. ఇందులో 2,058 దివ్యాంగులు, 6,532 వితంతువులు, 22 మంది చేనేత కార్మికులు, 325 మంది గీత కార్మికులు, 1,592 మంది ఒంటరి మహిళలు ఉన్నట్లు వివరించారు. క్యాతనపల్లి, మందమర్రి ప్రాంతాలకు చెందిన 1,040 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించినట్లు తెలిపారు. దివ్యాంగుల పింఛన్ల మంజూరులో ఎదురవుతున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి, అవసరమైన ధ్రువీకరణ పత్రాలు పొందేలా చర్యలు తీసుకొని అర్హులకు పింఛన్లు మంజూరు చేయించడం అభినందనీయమన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం


పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో గత సంవత్సరం సుమారు 3,500 ఇళ్లు మంజూరు చేయగా, మొత్తం 5,500 ఇళ్ల మంజూరుకు చర్యలు చేపట్టామని, ఇప్పటి వరకు సుమారు 1,800 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని చెప్పారు. అర్హులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు వైద్య సహాయం అందిస్తున్నట్లు వివరించారు. అత్యవసర వైద్య చికిత్సల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి, ఎల్ఓసీ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. క్యాతనపల్లి, మందమర్రి ప్రాంతాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అమృత్ పథకం కింద క్యాతనపల్లికి రూ.40 కోట్లు, మందమర్రికి రూ.30 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. మందమర్రి ప్రాంతంలో సింగరేణి ఆధ్వర్యంలో 600 ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో భోజనశాల నిర్మాణానికి రూ.60 లక్షలు, పైకప్పు నిర్మాణానికి డీఎంఎఫ్‌టీ నిధుల ద్వారా రూ.30 లక్షలు కేటాయించి పనులు పూర్తి చేశామని చెప్పారు. మందమర్రిలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రూ.10 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టి నాణ్యమైన విద్య, ఉచిత అల్పాహారం అందిస్తున్నామని, యువతకు ఉపాధి కల్పించేందుకు ఆధునిక సాంకేతిక కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

అర్హులకు రూ.5 లక్షల జీవిత బీమా

18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన అర్హులకు రూ.5 లక్షల బీమా సదుపాయం కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా యోజనను అమలు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ నెల 19వ తేదీ నుంచి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, శిబిరాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. పట్టణ ప్రాంతాల్లో నేరుగా వివరాల నమోదు, గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా దరఖాస్తుల ప్రక్రియ చేపట్టాలని అధికారులకు సూచించారు.

అర్హులకు పింఛన్లు అందేలా చర్యలు

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.. జిల్లాలో మంజూరైన నూతన చేయూత పింఛన్లతో లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దివ్యాంగుల పింఛన్లకు సంబంధించి 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్నట్లు వైద్యులు ధ్రువీకరించిన వారికి అర్హత ఉంటుందని వివరించారు. ధ్రువీకరణ పత్రాల్లో లోపాలు ఉన్నవారు సంబంధిత వైద్య నిపుణుల కమిటీని ఆశ్రయించి అప్పీల్ చేసుకోవాలని సూచించారు. 360 డిగ్రీల డేటా పరిశీలనలో అర్హులుగా గుర్తించినప్పటికీ సాంకేతిక కారణాలతో పింఛన్లు పొందని వారి వివరాలను సరిచేసి మంజూరుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల పథకాల అమలులో అర్హులకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



దోమ మండలంలో 665 మంది లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా దోమ మండలం తిమ్మాయిపల్లిలోని ఎస్‌జీ గార్డెన్‌లో మంగళవారం నిర్వహించిన చేయూత పెన్షన్ మంజూరు పత్రాలను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి దోమ మండలానికి చెందిన 665 మంది అర్హులైన లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ దోమ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 665 మంది అర్హులైన లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పేదల సంక్షేమం, ప్రజల ఆత్మగౌరవమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేదలకు కొత్తగా చేయూత పింఛన్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నప్పటికీ, ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు.నెలనెలా కొంత ఆర్థిక సహాయం అందితే ఆత్మగౌరవంతో జీవించవచ్చని ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వృద్ధులు, మహిళలు, ఇతర అర్హులైన పేదలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం నూతన చేయూత పింఛన్లను మంజూరు చేసిందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ కనీస ఫీజు పెంపు

మంత్రి లోకేశ్‌కు అపెక్మా కృతజ్ఞతలు

ఇంజినీరింగ్ కనీస ఫీజు రూ.40 వేల నుంచి రూ.47 వేలకు పెంపు

ప్రభుత్వానికి, మంత్రి లోకేశ్‌కు ఇంజినీరింగ్ కాలేజీల యాజమాన్యాల సంఘం కృతజ్ఞతలు

రెండు నెలల్లో కొత్త బ్లాక్ పీరియడ్ పూర్తి ఫీజుల ఖరారు

నెలకు రూ.400 కోట్ల రీయింబర్స్ నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి

విద్యార్థుల సర్టిఫికెట్లు నిలిపివేయవద్దని కాలేజీలకు ఆదేశం



ఆంధ్రప్రదేశ్‌లోని ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల కనీస ఫీజును ప్రభుత్వం పెంచింది. ఇప్పటివరకు రూ. 40,000గా ఉన్న కనీస వార్షిక ఫీజును రూ. 47,000కు సవరిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ తాత్కాలిక ఫీజు పెంపు నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల యాజమాన్యాల సంఘం (అపెక్మా) స్వాగతించింది. ఇంజినీరింగ్ కళాశాలల స్థితిగతులను దృష్టిలో ఉంచుకుని ఫీజును సవరించినందుకు కూటమి ప్రభుత్వానికి, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు అపెక్మా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. రాబోయే 2026--29 కొత్త బ్లాక్ పీరియడ్‌కు సంబంధించిన పూర్తి ఫీజుల వివరాలను రానున్న రెండు నెలల్లో ప్రభుత్వం ఖరారు చేయనుందని యాజమాన్యాలు తెలిపాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల ప్రక్రియపైనా అపెక్మా కీలక విషయాలను వెల్లడించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు రీయింబర్స్‌మెంట్ బకాయిల కింద సుమారు రూ. 5,000 కోట్లను విడుదల చేసిందని పేర్కొంది. ప్రస్తుతం ప్రతినెలా రూ. 200 కోట్ల నుంచి రూ. 250 కోట్ల వరకు విడుదలవుతుండగా, ఈ మొత్తాన్ని రూ. 400 కోట్లకు పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. 2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించి రూ. 1,800 కోట్లకు ప్రొసీడింగ్స్ జారీ కాగా, అందులో ఇప్పటికే రూ. 1,000 కోట్లు విడుదలయ్యాయని తెలిపింది. మిగిలిన రూ. 800 కోట్లు రాబోయే రెండు మూడు నెలల్లో క్లియర్ అవుతాయని స్పష్టం చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే 2026--27 విద్యా సంవత్సరానికి చెందిన కనీసం 50 శాతం నిధులను విడుదల చేయాలని కోరినట్లు అసోసియేషన్ పేర్కొంది. విద్యార్థులకు నేరుగా ఎంటీఎఫ్ (మెయింటెనెన్స్ ట్యూషన్ ఫీజు) నిధులను జమ చేసే విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని వివరించింది. అదే సమయంలో, ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యాలకు అపెక్మా పలు కీలక ఆదేశాలు జారీ చేసింది. కోర్సు పూర్తి చేసుకున్న చివరి సంవత్సరం విద్యార్థుల సర్టిఫికెట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిపివేయవద్దని స్పష్టం చేసింది. ప్రభుత్వ ప్రొసీడింగ్స్ జారీ అయినప్పటికీ సర్టిఫికెట్ల జారీలో సమస్యలు ఎదుర్కొంటున్న విద్యార్థులు నేరుగా తమను సంప్రదించవచ్చని సూచించింది. హాస్టల్ లేదా రవాణా ఫీజుల పేరిట ప్రవేశాలను నిరాకరించవద్దని, ప్రభుత్వం నిర్దేశించిన కనీస ఫీజుతోనే అడ్మిషన్లు కల్పించాలని ఆదేశించింది. అడ్మిషన్లు ఆలస్యం కావడం లేదా హాజరు నమోదు సమస్యల వల్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ అర్హత కోల్పోయిన విద్యార్థుల వివరాలను వెంటనే సరిచేసి రెగ్యులరైజ్ చేయాలని కాలేజీలకు స్పష్టం చేసింది.

మైనారిటీలకు సబ్సిడీపై టైలరింగ్ మిషన్ల పంపిణీ చేసిన పరిగి ఎమ్మెల్యే టీఆర్ఆర్



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరిగి ఎమ్మెల్యే టి పి సి సి ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి మైనారిటీలకు సబ్సిడీపై టైలరింగ్ మిషన్లను మంగళవారం మైనారిటీ నాయకులతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు,స్థానిక నాయకులతో కలిసి పరిగి పట్టణానికి చెందిన 27 మంది,పరిగి మండలానికి చెందిన 94 మంది మైనారిటీ లబ్ధిదారులకు సబ్సిడీపై టైలరింగ్ మిషన్లను పంపిణీ చేశారు. మొత్తం 121 మంది లబ్ధిదారులకు టైలరింగ్ మిషన్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, మైనారిటీ నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాచినపల్లి లో ఐదు లీటర్ల నాటుసారా స్వాధీనం

ఇద్దరిపై కేసులు నమోదు

నూతనకల్(క్రైమ్ మిర్రర్): మండల పరిధిలోని మాచినపల్లి గ్రామంలో నాటుసారా విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు నూతనకల్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో గ్రామంలోని రెండు ప్రాంతాల్లో మొత్తం ఐదు లీటర్ల నాటుసారా గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.5 లీటర్ల నాటుసారా లభించగా వాటిని సీజ్ చేసి విక్రేతలు ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన నాటుసారా తయారీ, విక్రయాలను మండల పరిధిలో పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా కఠినంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎస్ఐ తెలిపారు. మండల పరిధిలో ఎక్కడైనా నాటుసారా తయారీ, విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే ప్రజలు నిర్భయంగా పోలీసులకు నేరుగా సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. నాటుసారా నిర్మూలనకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ నాగరాజు విజ్ఞప్తి చేశారు.

అడవి ఆముద కాయలు తిని 9 మంది విద్యార్థులు అస్వస్థత...

విద్యార్థులను పరామర్శించిన పరిగి ఎమ్మెల్యే డాక్టర్టి.రామ్మోహన్ రెడ్డి



క్రై మీటర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా పరిగి మండలం ఇబ్రహీంపూర్ తండాలోని రూప్ సింగ్ నాయక్ తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న అడవి ఆముద కాయలు తిని 9 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు.వెంటనే విద్యార్థులను పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (సర్) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆసుపత్రికి చేరుకుని చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.విద్యార్థులు ఎవరూ ఆందోళన చెందవద్దని, తల్లిదండ్రులకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.అస్వస్థతకు గురైన 9 మంది విద్యార్థుల్లో భావన అనే విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలపడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నీలోఫర్ ఆసుపత్రికి తరలించారు. వెంటనే స్పందించిన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి నీలోఫర్ ఆసుపత్రి వైద్యులతో ఫోన్ ద్వారా మాట్లాడి,భావనకు మెరుగైన వైద్యం అందించాలని,ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.విద్యార్థి కుటుంబానికి ధైర్యం చెప్పి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

ఏకగ్రీవంగా ఎన్నికైన టిఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ

జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా షేక్ రంజాన్, పారుపల్లి నాగేశ్వరరావు



ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో : ఖమ్మం జిల్లా ముదిగొండలో జరిగిన టిఎస్ యుటిఎఫ్ 7వ మహాసభలలో జిల్లా కమిటీని రాబోయే రెండు సంవత్సరాలకు గాను (2026-28) ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. 111 మందిని జిల్లా కమిటీ సభ్యులుగా 19 మందిని జిల్లా ఆఫీస్ బేరర్లుగా 32 మందిని జిల్లా మహాసభ ప్రతినిధులుగా 08 మందిని ఎప్టబ్ల్యూఎస్ రాష్ట్ర కౌన్సిలర్లుగా 5 గురిని ఆడిట్ కమిటీ సభ్యులుగా మహాసభల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా షేక్ రంజాన్ పారుపల్లి నాగేశ్వరరావు ఉపాధ్యక్షులుగా బుర్రి వెంకన్న షమీ కోశాధికారిగా వల్లంకొండ రాంబాబు కార్యదర్శులుగా రాందాస్ నర్సయ్య నాగేశ్వరరావు సురేష్ నిర్మలా కుమారి నాగూర్ వలీ ఉద్దండ్ పద్మ రామకృష్ణ కోటేశ్వరరావు ఉమామహేశ్వర రెడ్డి విజయ్ ప్రశాంతి శ్రీనివాసరావు ఆడిట్ కమిటీ కన్వీనర్ గా సుధాకర్ సభ్యులుగా అరవింద్ కుమార్ కే వెంకటేశ్వర్లు జిడిఎస్వి రమణ ఎండి రఫీ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా బి రాజు వ్యవహరించారు. పరిశీలకులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గాభవాని సహాయకులుగా మందడపు శ్రీనివాసరావు వ్యవహరించారు.

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 బుధవారం 18-11-2026



నేడు చేరుతూ పెంచన్ ప్రాసిడింగ్ పంపిణీకి ఎమ్మెల్యే రాక

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలానికి చేయూత పెన్షన్ ప్రోసిడింగ్ పంపిణీ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి నేడు విచ్చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పి గోపాల్ నాయక్ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు తెలిపారు. మంగళవారం వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ చేయూత పెన్షన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చేయూత పెన్షన్ కార్యక్రమాన్ని ప్రొసిడింగ్ పంపిణీ కార్యక్రమం విజయ్ చంద్ర ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్నం రెండు 30 గంటలకు ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి చేయూత పెన్షన్ లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సెల్ నాయకులు శివరాం నాయక్, ఇప్పాయిపల్లి గ్రామ సర్పంచ్ ఎర్రం పోటి మల్లేష్, రాంపూర్ గ్రామ సర్పంచ్ చెక్కల తిరుపతయ్య, అనంతసాగర్ ఉపసర్పంచ్ మహేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ల్యాగల లాలు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్ లాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీను భీమయ్య నర్సింహులు భరత్ కుమార్ రాజు మోహన్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు మంత్రి పొంగులేటి పరామర్శ



ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: సీనియర్ పాత్రికేయులు ఎస్ కే.ఖాదర్ బాబా సతీమణి ఉషారాణి ఇటీవల హఠాన్మరణం చెందగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార మరియు పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మంగళవారం రాత్రి పరామర్శించారు. అలాగే సత్తుపల్లి పట్టణంలో డాక్టర్ ఇమ్మడి ప్రసాద్ తండ్రి ఇమ్మడి రంగారావు ఇటీవల చనిపోగా ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అలాగే నడిపల్లి జనార్దన్ రావు ఇటీవల మరణించగా మంగళవారం రాత్రి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఉపాధ్యాయుడు చల్లగోళ్ల అప్పారావు సతీమణి మాధవికి శస్త్ర చికిత్స జరగగా ఆమెను పరామర్శించారు. మందపాటి చిట్టిబాబు, దాసరి రాణి, ఫయాజ్ ల ఇళ్లకు వెళ్లి.. వారి ఆరోగ్య వివరాలు తెలుసుకుని.. ప్రమర్శించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

షూటింగ్ స్పాట్‌గా రామగిరి ఖిల్లా?

చారిత్రక కట్టడాలను పరిశీలించిన అక్కినేని నాగచైతన్య..

సినిమా లొకేషన్ వేటలో రామగిరికి అక్కినేని నాగచైతన్య





పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ నవంబర్ 17: న్యూస్: చారిత్రక వైభవానికి ప్రతీకగా నిలిచిన పెద్దపల్లి జిల్లా రామగిరి ఖిల్లాపై సినీ రంగం దృష్టి పడిందా? ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగచైతన్య మంగళవారం ఈ ప్రాంతాన్ని సందర్శించడం స్థానికంగా ఆసక్తిని రేకెత్తించింది. రామగిరి మండలం బేగంపేట శివారులో ఉన్న ఖిల్లాను సందర్శించిన ఆయన, అక్కడి చారిత్రక నిర్మాణాలు, కోటలు, బురుజులను నిశితంగా పరిశీలించారు. బేగంపేట గ్రామం నుంచి ఖిల్లాపైకి చేరుకున్న నాగచైతన్య, పరిసర ప్రాంతాలను పరిశీలించిన అనంతరం వచ్చిన మార్గంలోనే తిరిగి కిందకు చేరుకున్నారు. అక్కడి నుంచి హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. సాధారణ పర్యటనగానే కనిపించిన ఈ సందర్శన వెనుక సినిమా షూటింగ్ లొకేషన్ పరిశీలన ఉద్దేశం ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. భవిష్యత్తులో ఇక్కడ సినిమా చిత్రీకరణ చేపట్టే అవకాశాలను పరిశీలించేందుకే ఆయన వచ్చినట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. అయితే షూటింగ్ ప్రతిపాదనపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు.ప్రకృతి అందాలు, చారిత్రక నేపథ్యం కలగలిసిన రామగిరి ఖిల్లా సినిమా చిత్రీకరణకు అనువైన ప్రాంతంగా నిలిచే అవకాశముందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ పర్యటనలో నాగచైతన్య వెంట మాజీ సైనికుడు మహిపాల్‌రెడ్డి, జంగపల్లి సత్యం, శనిగరం రమేష్,స్థానికులు ఉన్నారు.

మండల కేంద్రాల్లో ఆతుకూరి మొల్లమాంబ విగ్రహాలు ఏర్పాటు చేయాలి

- మొల్లమాంబకు సముచిత గౌరవం కల్పించాలి.. కుమ్మర కుటుంబాలకు ప్రభుత్వ భరోసా అందించాలి
- సంప్రదాయ వృత్తి పరిరక్షణకు ఆధునిక పనిముట్లు, విద్యుత్ కుండల తయారీ చక్రాలు అందించాలి
- మట్టి నిల్వకు ప్రత్యేక స్థలాలు.. కుమ్మర కుటుంబాలకు ఆర్థిక చేయూత, సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి
- కుమ్మర యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ప్రత్యేక ప్రోత్సాహం కల్పించాలి
- పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కు వినతి

వనపర్తి నవంబర్ 17 క్రైమ్ మిర్రర్ : తెలుగు సాహిత్య చరిత్రలో తనదైన రచనా శైలితో చిరస్థాయిగా నిలిచిన మహాకవయిత్రి ఆతుకూరి మొల్లమాంబకు సముచిత గౌరవం కల్పించాలని, వనపర్తి జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో ఆమె విగ్రహాలను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నాయకులు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును కోరారు. అలాగే తరతరాలుగా సంప్రదాయ కుమ్మరి వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న కుటుంబాల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం అందించాలని విజ్ఞప్తి చేశారు.

మంగళవారం వీపనగండ్ల మండల కేంద్రంలో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావును తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (ఓ=ఖూ) వనపర్తి జిల్లా పరిధిలోని పానగల్, వీపనగండ్ల, చిన్నంబావి మండలాల కుమ్మర సంఘం నాయకులు వనపర్తి జిల్లా అధ్యక్షులు సుగురు రాములు. గౌరవ అధ్యక్షులు సూర్యవంశం వెంకటేష్ స్వామి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కుమ్మర సంఘం అధ్యక్షుడు రాములు, గౌరవ అధ్యక్షుడు సూర్యవంశం వెంకటస్వామి మాట్లాడుతూ.. ఆతుకూరి మొల్లమాంబ తెలుగు సాహిత్యానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సరళమైన తెలుగు భాషలో రామాయణాన్ని రచించి సామాన్య ప్రజలకు సైతం సాహిత్య మాధుర్యాన్ని చేరువ చేసిన గొప్ప కవయిత్రి మొల్లమాంబ అని కొనియాడారు. ఆమె చరిత్ర, సాహిత్య ప్రతిభ భావితరాలకు తెలిసేలా ప్రతి మండల కేంద్రంలో విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు.



కుమ్మరి వృత్తికి ప్రభుత్వ ప్రోత్సాహం అవసరం

తరతరాలుగా మట్టి కుండలు, ప్రమిదలు ఇతర మట్టి వస్తువులను తయారు చేస్తూ జీవనం సాగిస్తున్న కుమ్మర కుటుంబాలు ప్రస్తుతం అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయని నాయకులు తెలిపారు. సంప్రదాయ వృత్తిని కాపాడటంతో పాటు ఆధునిక పద్ధతుల్లో ఉపాధిని మెరుగుపరుచుకునేందుకు విద్యుత్‌తో పనిచేసే కుండల తయారీ చక్రాలు, ఆధునిక పనిముట్లు అందించాలని కోరారు. మట్టి నిల్వ చేసుకునేందుకు ప్రత్యేక స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

కుమ్మర కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలి

కుమ్మర కుటుంబాలకు ప్రత్యేక ఆర్థిక సహాయం, సబ్సిడీ రుణాలు మంజూరు చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు. కుమ్మర యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ప్రత్యేక అవకాశాలు కల్పించాలని, వృత్తి నైపుణ్యాల అభివృద్ధికి అవసరమైన శిక్షణ అందించాలని విజ్ఞప్తి చేశారు. కుమ్మర సంఘాల అభివృద్ధికి, సామాజిక భవనాల నిర్మాణానికి ప్రభుత్వం సహకరించాలని కోరారు.

మొల్లమాంబకు గౌరవం.. కుమ్మర సమాజానికి భరోసా

ఆతుకూరి మొల్లమాంబ కుమ్మర సామాజిక వర్గానికి గర్వకారణమని, ఆమెకు తగిన గుర్తింపు కల్పించడం ద్వారా సమాజంలో సాంస్కృతిక చైతన్యం, భావితరాల్లో స్ఫూర్తి పెరుగుతుందని నాయకులు పేర్కొన్నారు. మొల్లమాంబ విగ్రహాల ఏర్పాటు, సంప్రదాయ కుమ్మరి వృత్తి పరిరక్షణ, కుమ్మర కుటుంబాల సంక్షేమం వంటి అంశాలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి జూపల్లి కృష్ణారావును కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు, పానగల్, వీపనగండ్ల, చిన్నంబావి మండలాల కుమ్మర సంఘం నాయకులు, వివిధ గ్రామాలకు చెందిన కుమ్మర సామాజిక వర్గ ప్రతినిధులు పాల్గొన్నారు.

దళిత ఎంపీని అవమానించడం ప్రజాస్వామ్యానికే అవమానం!

ప్రోటోకాల్ నిబంధనలు పాటించని అధికారుల తీరుపై కాంగ్రెస్ నేతల ఆగ్రహం

స్వలాభం, రాజకీయ గుర్తింపు కోసమే ఎంపీ పర్యటనపై వివాదం సృష్టిస్తున్నారు

ప్రజా మద్దతుతో గెలిచిన ఎంపీని కించపరచడం సరికాదు

ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులకు సముచిత గౌరవం కల్పించాలి

ప్రెస్ క్లబ్, పెద్దపల్లి, నవంబర్ 17: పెద్దపల్లి నియోజకవర్గంలోని కాల్వ శ్రీరాంపూర్ మండలంలో నిర్వహించిన చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో చోటుచేసుకున్న ప్రోటోకాల్ వివాదంపై కాంగ్రెస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం, ఎంపీకి తగిన గౌరవం కల్పించకపోవడం, అనంతరం చోటుచేసుకున్న పరిణామాలపై మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. వ్యక్తిగత స్వలాభం, రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు దళిత యువ ఎంపీని లక్ష్యంగా చేసుకుని వివాదాలు సృష్టించడం బాధాకరమని మండిపడ్డారు. షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్నం 12 గంటలకు జరగాల్సిన కార్యక్రమం ఆలస్యం కావడంతో ఎంపీ దాదాపు రెండు గంటలపాటు వేచి ఉండి



మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో కార్యక్రమానికి హాజరయ్యారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మరో మండలంలో ముందుగా నిర్ణయించిన కార్యక్రమంలో ఉండటంతో ఈ కార్యక్రమానికి రాలేకపోయారని పేర్కొన్నారు. కార్యక్రమానికి చేరుకున్న ఎంపీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులతో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారని వివరించారు. అనంతరం సభలో ప్రసంగిస్తూ, ఇతర కార్యక్రమాలు ఉండటంతో పాటు సాయంత్రం 6.30 గంటల్లోపు హైదరాబాద్ చేరుకుని పూజా కార్యక్రమానికి హాజరుకావాల్సి ఉందని వెల్లడించినట్లు తెలిపారు. అయితే ఎంపీ కార్యక్రమానికి హాజరైనప్పటికీ మండల స్థాయి అధికారులు ప్రోటోకాల్ నిబంధనలను పాటించకపోవడం విచారకరమన్నారు. ఎంపీ చేతుల మీదుగా చేయూత పెన్షన్ల పంపిణీ చేపట్టాల్సి ఉండగా, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోకపోవడం ప్రజాప్రతినిధిని అవమానించడమేనని విమర్శించారు. కలెక్టర్ రాక కోసం ఎదురుచూస్తూ కార్యక్రమ నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. ఎంపీ పర్యటన సందర్భంగా జరిగిన పరిణామాలను కొందరు వ్యక్తులు తమ రాజకీయ స్వప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఎంపీని అడ్డుకున్నామంటూ సోషల్ మీడియా గ్రూపుల్లో ప్రచారం చేసుకోవడం కోసం ఆయనను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ప్రజల మద్దతుతో భారీ మెజారిటీ సాధించి గెలుపొందిన దళిత యువ ఎంపీ పట్ల ఇలాంటి వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. గత 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో విద్యార్థి సంఘం, యువజన కాంగ్రెస్ నాయకులుగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన కొందరు వ్యక్తులు తమ స్వలాభం కోసం, పెద్ద నాయకుల వద్ద గుర్తింపు పొందేందుకు ఇలాంటి వివాదాలకు తెరలేపడం సమంజసం కాదని అన్నారు. ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం కల్పించడంతో పాటు ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ నిబంధనలను అధికారులు కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో మాజీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు బండారి సునీల్ గౌడ్, ఆరెపల్లి రాహుల్, సజ్జాద్, బొంగూరి కైలాసం, కామ విజయ్, ప్రశాంత్, శ్రీకర్ తడితేరులజ్ తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం: బర్త్‌డే వేడుకలు జరుపుకున్న పోలీసులపై వేటు

ఐదుగురిని హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేసిన సీపీ అంబర్ కిషోర్ ఝా

మరో 9 మంది సిబ్బందిపై శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు

క్రమశిక్షణ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరిక

బెల్లంపల్లి నవంబర్ 17 (క్రైమ్ మిర్రర్): విధి నిర్వహణలో బాధ్యతలను విస్మరించి, పోలీస్ స్టేషన్‌లో పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటూ డ్యాన్స్ చేసిన ఘటనపై రామగుండం పోలీస్ కమిషనర్ (సీపీ) అంబర్ కిషోర్ ఝా తీవ్రంగా స్పందించారు. పోలీస్ శాఖ ప్రతిష్టకు, క్రమశిక్షణకు భంగం కలిగించేలా వ్యవహరించిన బెల్లంపల్లి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బందిపై కొరడా ఝళిపించారు. ఈ ఘటనకు బాధ్యులైన ఐదుగురు సిబ్బందిని తక్షణమే పోలీస్ కమిషనరేట్ హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయగా, మరో 9 మంది సిబ్బందిపై శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలకు ఆదేశించారు.

ఘటన నేపథ్యం: బెల్లంపల్లి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కొందరు సిబ్బంది ఇటీవల విధి సమయంలోనే తమ బాధ్యతలను పక్కనపెట్టి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ క్రమంలో వారు డ్యాన్స్ చేస్తూ క్రమశిక్షణను ఉల్లంఘించడంతో పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం వాటిల్లింది. ఈ వ్యవహారం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో విచారణ జరిపిన సీపీ అంబర్ కిషోర్ ఝా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకున్నారు.

సీపీ స్పష్టమైన హెచ్చరిక: ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సిబ్బందికి స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. పోలీస్ శాఖలో క్రమశిక్షణతో పాటు బాధ్యతాయుతమైన విధి నిర్వహణ అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించడం ఏమాత్రం సహించరాని విషయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ శాఖ గౌరవ ప్రతిష్టలను కాపాడేలా వృత్తిపరమైన నిబద్ధతతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. భవిష్యత్తులో విధుల్లో నిర్లక్ష్యం వహించినా, క్రమశిక్షణ ఉల్లంఘించినా లేదా శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే చర్యలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.